# ★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 2 | సంచిక : 9 | ఎడిటర్ : వై. కనకరాజు | 2007 డిసెంబర్ 15-31 | పేజీలు : 8 | వెల : రూ. 5/-


★రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




## ప్రభువైన యేసుక్రీస్తును దేవుని ముద్దుబిడ్డగా వర్ణిస్తూ...

దేవుని 'ముద్దుబిడ్డ'గా జన్మించిన యేసుని అప్పటి దినాల్లోనే దేవుడు మరనేక రకాలుగా ఘనపరిచి లోకం తెలుసుకొనుటకు వ్రాయించి ఉంచాడు. ఆ రచనలే నేడు బైబిలు రూపాన ప్రతి క్రైస్తవుని దగ్గర కనబడుతుంది. యేసు జన్మించిన దేశానికి తూర్పుదేశాన ఉన్న జ్ఞానులు ఆయన గూర్చెరిగి, ఆయనను చూచుటకు వచ్చిరని వ్రాయబడింది. వారు ఈ లోకపు జ్ఞానులు. **యేసుక్రీస్తు దేవుని జ్ఞానమై యున్నారు.** వారు ఈలోకపు జ్ఞానులు కాబట్టే... యూదుల రాజు పుట్టాడని గ్రహించి యెరూషలేముకు వచ్చి...

**యూదులరాజుగా పుట్టినవాడెక్కడున్నాడు? తూర్పు దిక్కున మేము "ఆయన నక్షత్రము చూచి" ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి.**

ప్రియులారా జ్ఞానులు నక్షత్ర రాశులను అంచనా అయితే వేయగలిగారు కానీ ఆయన ఎక్కడ పుడతారో, ఎప్పుడుపుడతారోయని ఖచ్చితంగా తెలుసుకోలేకపోయారు. రాజుగా పుట్టాడని ఎరిగారు. రాజు ఎవరైనా రాజమహల్లోనే పుడ్తారనే అమాయకపు ఆలోచనతో రాజు వద్దకు వెళ్లి అడిగారు. సృష్టియైన నక్షత్రం సంగతి వివేచించగలిగారే గానీ సృష్టికర్తయైన దేవుని సంగతి వివేచించుటలో విఫలమైపోయినట్లు లేఖనాలు చెప్తున్నాయి. నిజమే కదా నేడు కూడా లోకాన ఆలాగుననే జరుగుతోంది. తుపాను హెచ్చరికలు, సునామీ హెచ్చరికలు, భూకంప సూచనలు, అగ్నిపర్వతాలు ఎగజిమ్ముటను వివేచిస్తూ జాగ్రత్తలు ప్రకటిస్తున్నారే గానీ, వాటికి మూలమైన సృష్టికర్తను గూర్చి ఆలోచించినట్లు కనబడలేదని ఆధ్యాత్మికవేత్తలు అభిప్రాయపడుతుంటారు. జ్ఞానులు రాబోవు వాటిని ఎరుగుటకే అధికంగా ఆలోచిస్తారే గాని మూలాన్ని ఖచ్చితంగా అంచనావేయకపోవుట నేడు మనం చూస్తున్నాం. ఆనాటి జ్ఞానులు కూడా రాజు పుట్టాడని నక్షత్రాన్ని బట్టి లెక్కలు గట్టారు. రాజులెవరైనా రాజమందిరాల్లోనే పుడ్తారనే సామాన్యమైన ఆలోచనతో వెళ్లి రాజునడిగారు. యేసుపుట్టిన తరువాత జ్ఞానులు వచ్చి రాజునడిగిన తరువాత రాజుతో పాటు యెరూషలేము వాసులందరును కలవరపడినట్లు లేఖనాల్లో చూస్తాం. రాజైన హేరోదు ప్రధాన యాజకులను, శాస్త్రులను పిలిచి క్రీస్తు 2లో...



రాష్ట్రానికి రానున్న ప్రతిభాపాటిల్ 2లో...

లోకోక్తులు లోపలి పేజీల్లో...

సమాచారం టూకీగా... లోపలి పేజీల్లో...

దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 3లో...

మనం దైవజనులమే! చాకిరేవు 5లో...

కె.ఎ.పాల్ అరెస్ట్ 7లో...


లార్డ్ సర్వెంట్సా..? ల్యాండ్‌లార్డ్సా..? మినిస్ట్రీలు 7లో...

యుపిఎఫ్‌డబ్ల్యుఎ 8లో...


## అమెరికా ఆంధ్రులకు తగిన రక్షణ : వైఎస్

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: ఎన్నో ఆశలతో అమెరికా వెళ్లిన ప్రవాసాంధ్ర విద్యార్థుల్ని కొందరు గుర్తుతెలియని దుండగులు కాల్చిచంపడం విషాదకరమని ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. అమెరికాలోని లూసియానా యూనివర్సిటీలో జరిగిన కాల్పుల ఘటనపై ఆయన కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ప్రణబ్‌ముఖర్జీ, అమెరికాలోని భారత రాయబారితోనూ ముఖ్యమంత్రి టెలిఫోన్‌లో మాట్లాడారు. వారి భౌతిక కాయాల్ని రాష్ట్రానికి పంపే ఏర్పాట్లు చేయాలని వైఎస్ కోరారు. అమెరికాలో నివసిస్తున్న



ప్రవాసాంధ్రులకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని అభ్యర్థించారు. తెలుగు విద్యార్థులు అకాల మృత్యువాత పడటం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యుల్ని రాష్ట్రప్రభుత్వం తరపున పరామర్శించాలని కరీంనగర్, కడప జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మృతుల భౌతిక కాయాల్ని రాష్ట్రానికి రప్పించే విషయాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హరినారాయణను ఆదేశించారు. కాగా లూసియానా స్టేట్ యూనివర్సిటీలో ఇద్దరు ఆంధ్రా విద్యార్థుల హత్యోదంతంతో సంబంధముదని అనుమానిస్తున్న ముగ్గురు నల్లజాతీయుల కోసం పోలీసులు వేట ముమ్మరం చేశారు.

## విజయవంతమైన 'బాబు' ఏరువాక

విశాఖ జిల్లాలోని పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన ఏరువాక కార్యక్రమం విజయవంతమైనందుకు పార్టీశ్రేణులు ఆనందం వ్యక్తంచేశాయి. ఈ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథంపట్టారు. వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు చేసిన హవావుడి బాబును సైతం విస్మయపరచింది.

ఓ ప్రక్క వైఎస్‌ను విమర్శిస్తూనే మరో ప్రక్క వచ్చే ఎన్నికలలో దేశం పార్టీకి అఖండ విజయం చేకూర్చాలని ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పరవాడ, అచ్యుతాపురం, వెంకటాపురం, నారాయణపురంత, పంచదార్ల, కొత్తూరు, యలమంచిలి, పాయకరావుపేట, ఎస్.రాయవరం తదితర ప్రాంతాలలో రైతుల దుస్థితి గురించి ఏకరువు పెట్టారు. మహిళలను ఆకర్షించడానికి డ్వాక్రా సంఘాల వారికి 10 పైసల వడ్డీకి రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

చెరుకు బండిపైన మరో దగ్గర



ఎడ్లబండిపైన ప్రయాణిస్తూ రైతులతో మాట్లాడటం ఆసక్తి కలిగించింది. వరిచేను కోస్తున్న మహిళలతో పాటు చంద్రబాబు కూడా వరికోయడం ప్రజలను ఆకర్షించింది.

## 'సైన్స్ కాంగ్రెస్'కు భారీ భద్రత


క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టే సైన్స్ కాంగ్రెస్ నిర్వహణకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 30 ఏళ్ల తరువాత నగరంలో జరగనున్న ఈ సదస్సులో ముఖ్యమంత్రి మన్మోహన్‌సింగ్, మాజీ రాష్ట్రపతి 2లో...




సైన్స్‌కాంగ్రెస్ ఏర్పాట్లపై సిబ్బందితో చర్చిస్తున్న సిపి సాంబశివరావు











కిరణ్ కృష్ణ, రియల్ ఎస్టేట్స్ అధినేత, కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకులు 3లో


పరిశుద్ధాత్మ పూర్ణులైన స్త్రీలు 2లో


ఎ.ఎన్.ఆర్ షాపింగ్ మాల్ క్రిస్మస్ వేడుకలు 6లో


ఎం.సరోజిని దేవదాస్ దంపతుల ఆధ్వర్యంలో టు వరల్డ్స్ పబ్లిక్‌స్కూల్ వార్షికోత్సవం మరియు క్రిస్మస్ 6లో



## ★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం




*(మొదటి పేజీ తరువాయి...)*

అనబడిన యేసు ఎక్కడ పుట్టునని అడిగెను. ఆలాగునే జ్ఞానులను పిలిచి నక్షత్రం వారికి కనబడిన సమయం ఖచ్చితంగా తెలిసికొనెను. రాజైన హేరేదు తన రాజ్యాధికారం పోతుందేమోనని భయపడినట్లు మనం గ్రహించవచ్చు. ఎందుకంటే పుట్టిన శిశువు యూదుల రాజుగా పిలువబడ్డారు. యేసు పుట్టుకను గూర్చి ఇలా మనం ఆలోచిస్తున్న కొలదీ అనేక సంగతులు తెలుస్తుంటాయి. అదే దైవజ్ఞానం గల బైబిలు ఘనత. ఇంకను కొన్ని సంగతులు చూస్తూ సాగుదాం. దేవుని ముద్దుబిడ్డ 'పశువుల పాక'లో పుట్టినట్లు అత్యధికశాతం నేటివరకు బోధించబడింది. లేఖనాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆయన 'పశువుల పాక'లో పుట్టినట్లు కనబడదు. నత్రములో వారికి చోటులేనందున 'పశువులతొట్టె'లో యేసును పరుండబెట్టినట్లు వ్రాయబడింది. యేసు తల్లిదండ్రులు యెరూషలేముకు వచ్చినపుడు ఆమె ప్రసవదినాలు నిండినాయి అని వ్రాయబడింది. తొలిచూలు "కుమారుని కని" అని వ్రాయబడింది. యెరూషలేములో మాత్రం కన్నారని గ్రహించవచ్చు. ఏదైనా కొత్త ఊరికి వెళ్లినవారు సత్రంలో (లాడ్జిలో) దిగుటకద్దు. ఆనాటి సత్రాలు మనుషులకును మరియు వారి వాహనాలైన పశువులకు కూడా చోటుండునట్లు నిర్మించబడేవని లేఖనాన్ని బట్టి గ్రహించాలి. ఆ విధంగా పశువులకు ఏర్పాటు చేయబడ్డ దగ్గర బిడ్డను పరుండబెట్టినట్లు లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. అందువల్ల మన ప్రభువైన యేసుక్రీస్తు "పశువులపాక" లో పుట్టలేదని, పరుండబెట్టుటకు పశువుల తొట్టెను యేసు తల్లిదండ్రులు వాడుకొన్నారని గ్రహించుట అవశ్యం. ఆ తరువాత కొన్నాళ్లకు జ్ఞానులు శిశువును వెదుకుతూ నక్షత్ర సహాయంతో ఇంటిలోనికి వచ్చి ప్రభువును ఘనపరిచినట్లు చూడగలం. వారర్పించిన కానుకలు చూస్తే "బంగారము" గొప్పదనానికి రాజరికానికి గుర్తు. "సాంబ్రాణి" ఆయన యాజకత్వానికి గుర్తు. ''బోళము'' సర్వలోకుల పాప పరిహారానికై ఆయన చేయబోవు శిలువ మరణానికి (శ్రమలకు) సాదృశ్యంగా కనబడుతుంది. పరలోకపు తండ్రియైన దేవుని ప్రణాళిక ఎంత ఖచ్చితత్వంతో ఉందో లేఖనాలను గ్రహిస్తుంటే తెలుస్తుంది. వివేచిస్తే అవి మన కన్నులకు ఆశ్చర్యం కలిగిస్తాయి. దేవుడు తన ప్రియ కుమారుని లోకానికి పంపుటలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో చూస్తేనే ఆశ్చర్యం అనిపిస్తుంది.

ప్రియులారా! దేవుడు యేసుని ఎలా లోకానికి పంపారో అవ్విధంగానే మనల్ని కూడా అనేక జాగ్రత్తలతోనే లోకానికి పంపుతున్నారని గ్రహించుకుందాం. ఎందుకంటే సర్వలోకంలో గల వారందరును ఆయనకు 'ముద్దుబిడ్డలే' సుమా! ఆయనకు ఏ పక్షపాతము లేదని లేఖనం సాక్ష్యమిస్తుంది.

రాజైన హేరోదు ముద్దుబిడ్డయైన యేసును చంపించవలెనని వెదుకుతున్న కారణంగా దేవుడు తన దూతచే యేసును తల్లిదండ్రులతో సహా ఐగుప్తునకు పంపి రక్షించెనని చదువుతున్నాం. జ్ఞానులు చెప్పినట్లు యేసు రాజుకు కనబడక పోయినందున అదే ఊరిలోగల ఎందరినో రెండు సంవత్సరములకు లోపు పిల్లల్ని చంపించాడు. యేసు అక్కడ లేకపోవుట దేవుని సంకల్పం. ప్రభువైన యేసుక్రీస్తు దేవుని సంరక్షణలో ఉంటూ ఆయన ముద్దుబిడ్డగా జీవించి బాల్యం నుండి యవ్వనం వరకు తన తండ్రియు, మన తండ్రియునైన పరలోకపు దేవుని ప్రతి సంకల్పాన్ని మానవుల పట్ల సంపూర్ణంగా నెరవేర్చినట్లు గ్రహిస్తున్నాం. అందువలనే ఆయన లోకంలో అందరికంటే ఉన్నతులై నేడు లోకాన అత్యధికులచే సేవింపబడుతున్నారు.

మనం, మన పిల్లలు ఆ విధంగానే దైవచిత్తానుసారంగా లేఖనాలను ఘనపరుస్తూ జీవిస్తే మన కుటుంబాలు ఆశీర్వదింప బడతాయనుటలో ఎటువంటి సందేహము ఉండరాదు. ఎందుకంటే ఇదే వివరణ మొదటిలో లూకా సువార్త 2:32లో వ్రాయబడినట్లు పరలోకపు తండ్రిని బయల్పరచుటకు యేసుక్రీస్తు వచ్చారు. దేవుని గూర్చి అంతవరకు ఉన్న లోకస్తుల ఆలోచనకు భిన్నంగా బయల్పరచారు. అద్వితీయ దేవుని గూర్చి ఆయన ముద్దుబిడ్డగా, అద్వితీయ కుమారునిగా వచ్చిన మన ప్రభువైన యేసు బయల్పరచినట్లు వేరెవ్వరు బయల్పరచక పోవుట విశేషం. ఇందును గూర్చి ఒక లేఖనం ఆనాడే వ్రాయబడింది.

**✶ సత్యవంతుడైన వానిని(దేవునిని) ఎరుగవలెనని దేవుని కుమారుడు (యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమును గ్రహించియున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందున్న వారమై సత్యవంతుని యందున్నాము.**

# పరిశుద్ధాత్మ పూర్ణులైన స్త్రీలు

**(గత సంచిక తరువాయి...)**

**– సిస్టర్ సరోజిని దేవదాస్**

ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును. ఆయన రాజ్యము అంతయు లేనిదై యుండునని ఆమెతో చెప్పెను".

(లూకా 1:24-33)

కొన్ని వందల సంవత్సరాల క్రితమే యెషయా ప్రవక్త ప్రవచన సారమే ఈ అద్భుత కార్యము ఆప్రవచన వాక్యము ఈవిధంగా నెరవేరింది. "కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును" (యెషయా 7 :14) ఈ ప్రవచనమును ఆధారము చేసికొని ఆ దినాల్లో అనేకమంది కన్యకలు ప్రార్థన చేస్తూ ఆ ఇమ్మానుయేలుకు తన గర్భమును ఇవ్వాలని, తన గర్భము నుండే జన్మించాలని ఎదురుచూస్తూ వున్నారని నేను భావిస్తూవున్నాను. అటువంటి కన్యకలలో మరియు దేవుని దయను పొందుకుంది. అందుకే దేవుని దూత మరియను దర్శించి, ఆమెకు ప్రత్యక్షతను అనుగ్రహించుట గొప్ప అద్భుతం. ప్రార్థిస్తూ, ఆయన సన్నిధిలో ప్రవచన నెరవేర్పు కొరకు ఎవరైతే కనిపెట్టుకొని యుంటారో అటువంటి వారిని మన దేవుడు దాటిపోయేవాడు కాదు. వారికి తెలియజేయకుండా ఆయన ఏ కార్యము చేయడు. ఆ మహా గొప్ప భాగ్యము కన్యయైన మరియకు దక్కింది. సర్వోన్నతుడైన దేవుని కుమారుడైన ఆ గొప్ప దేవునికి తల్లియగుటకు ముందు ఆమె దేవుని కృపను పొందుకుంది. చాలాసార్లు ఆ కృపను కోల్పోవుట వలనే ఎన్నో వేదనలకు అనర్థాలకు గురైపోతున్నాము. దేవుని బిడ్డలుగా జీవించుటకు ఆశిస్తున్న ప్రతి స్త్రీకి ఆయన కృప మహా భాగ్యము.

"అందుకు మరియ– నేను పురుషుని ఎరుగనిదాననే, యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత– పరిశుద్ధాత్మ నీ మిాదికి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను



కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును. మరియు నీబంధువురాలు ఎలీసబెతు కూడ తన వృద్ధాప్య మందు ఒక కుమారుని గర్భమున ధరించింది. గొడ్రాలనబడిన ఆమెకు ఇది ఆరవ మాసము. దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కానేరదని ఆమెతో అనగా – దాసురాలను నీ మాట చొప్పున నాకు జరుగును గాకని మరియ దూతతో అనెను. అంతట దూత ఆమె యొద్ద నుండి వెళ్ళెను" (లూకా 1: 34-34)

"నేను పురుషుని ఎరుగని దానను "మానవ రీత్యా ప్రభువు మాట్లాడినా ఎన్నో అనుమానాలు, భయాలు మన హృదయాన్ని కలిచివేస్తాయి. అదే విషయాన్ని దూత ముందు పలికి తన అనుమానాలను తీర్చుకోవడానికి ముందు నిశ్చయించుకుంది. పురుషుని ఎరుగని దానిని గర్భమేమిటి? ఇది లోకం అంగీకరిస్తుందా మరణము తప్ప లేక గత్యంతరమేముంటుంది? పరిశుద్ధాత్మ నీమిాదికి వచ్చును, సర్వశక్తుని శక్తి నిన్ను కమ్ముకొనుట వలన నీవు గర్భము ధరిస్తావు.

దేవుని కుమారునికి నీవు తల్లి వౌతావు. పురుషుడు అక్కరతలేకుండగనే పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించిన రీతిగానే వృధాప్యంలో, స్త్రీ ధర్మం ముగిసిన తరువాత నీ బంధువురాలైన ఎలీసబెతు కూడా దేవుని కృప వలనే గర్భం ధరించింది. లోకరీత్యా, మానవ మనుగడలో అసంభవాలైనప్పటికి సర్వశక్తిమంతుడైన దేవునికి అసాధ్యము కాదని ఋజువు చేయుటకు దేవుడే ఈ గొప్ప అద్భుతాలు వారిరువురి జీవితాల్లో జరిగించాడు.

**(ఇంకావుంది)**

## 'సైన్స్ కాంగ్రెస్'కు...

*(మొదటి పేజీ తరువాయి...)*

అబ్దుల్‌కలాం తదితర ప్రముఖులతో పాటు విదేశీ విశ్వవిద్యాలయాల నుంచి పలువురు ప్రొఫెసర్లు వక్తలుగా హాజరుకానున్న నేపథ్యంలో సైన్స్ కాంగ్రెస్ వేదిక అయిన ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇప్పటినుంచే నిఘా నీడన చేరింది. వచ్చే నెల మూడు నుంచి ఏడవ తేదీ వరకు జరగనున్న ఈ సదస్సు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ ఎన్.సాంబశివరావు తెలిపారు.

# రాష్ట్రానికి రానున్న ప్రతిభాపాటిల్

***క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్:*** రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ శీతాకాలం విడిది కోసం డిసెంబర్ 22న హైదరాబాద్ రానున్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి విడిదిలో ఆమె 17 రోజులపాటు బస చేయనున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా అధికార యంత్రాంగం అప్రమత్తమంది. ఈ సందర్భంగా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రతిభాపాటిల్ మొదటిసారిగా విడిది చేసేందుకు ఇక్కడకు రానుండటంతో ఎటువంటి లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రక్షణశాఖ అధికారులు గురువారం వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేశారు. పోలీసు, వైద్య, ఆరోగ్యశాఖ, వాటర్‌బోర్డు, ఆర్‌అండ్‌బి తదితర శాఖలకు చెందిన అధికారులు హాజరు కానున్నారు. ఇటీవల



నగరంలో వరుసగా జరిగిన బాంబు పేలుళ్లను దృష్టిలో ఉంచుకొని పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాటుచేస్తున్నారు. రాష్ట్రపతి అతిథి గృహం కంటోన్మెంట్ పరిధిలో ఉండటంలో భద్రతా ఏర్పాట్లను దాదాపు రక్షణశాఖ చూస్తుంది. దీంతోపాటు స్థానికంగా సివిల్ పోలీసుల సహకారం తీసుకుంటారు. రాష్ట్రపతి జనవరి 7 రకు హైదరాబాద్‌లో ఉంటారు. ఒకరోజు తిరుపతి పర్యటనకు వెళతారని తెలిసింది.

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 3,500/- | 2,000/- |
| మధ్య పేజీల్లో | 5,000/- | 2,800/- | 1600/- |
| చివరి పేజీ | 8,000/- | 4,500/- | 2,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 8,000/- | 4,500/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 16,000/- | 9,000/- | 5,000/- |

వివరాలకు

సెల్ నెం.9346960601,9849134647 9393121588, 9866113513

మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

**క్రైస్తవనాడు పాతపేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి వచ్చిన మొదటి సంవత్సర 24 క్రైస్తవనాడు పేపర్లు *A-4* సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

**శ్లోకస్తు**

- ❁ ఆలోచన లేకుండా అధ్యయనం చేయడం పరమదండగ. అధ్యయనం చేయకుండా ఊరకే ఆలోచించడం శుద్ధదండగ. -కన్ఫ్యూషియన్
- ❁ ఎవరికష్టఫలితం వారికి ఉండేట్లు చూడటమే మంచి ప్రభుత్వం బాధ్యత. -అబ్రహాం లింకన్

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్: 9346960601,9849134647

**గమనిక**

✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక :9 డిసెంబర్ 15-31, 2007

☆ ☆ ☆

# ప్రేమను కనపర్చుదాం!

క్రీ॥శ॥ 2007 సంవత్సరం గడచింది. ఈ సంవత్సరం అనేక సంవత్సరాల కంటే ఎక్కువశాతం శాంతివంతంగానే గడిచిందని భావించవచ్చు. మానవుల్లో ప్రేమ, త్యాగం, సేవానిరతి ఎంతగా పరిఢవిల్లుతుందో లోకం అంత సంతోషంగా ఉంటుందని ఆధ్యాత్మికుల భావన. ఇప్పటితరం యువత కూడా అత్యధికశాతం ఆధ్యాత్మికత వైపు మొగ్గుచూపడం ఎన్నదగిన పరిణామమే! ఈ మధ్యే కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగులైన యువత కడుబీదలైనవారికి సేవ, సహాయం చేయుటకు ముందుకొచ్చారనేది మీడియాలో చూపబడింది. ఇది చాలా హర్షించదగ్గ విషయం. ఇదే కోవలో మరెందరో ముందుకు వచ్చి తమ సేవాపరిచర్యలు అందించుటకు అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఈ విషయంలో క్రైస్తవులదీ ప్రముఖ పాత్రే! అనేక రకాల పరిచర్యలతో దేశ సర్వతోముఖాభివృద్ధిలో మేమూ భాగస్తులమేనని ఘనంగా చాటువారిలో క్రైస్తవులు అనేకులు వున్నారు. మిషనరీల సేవలు మొదలైనప్పుడు ప్రారంభించబడిన సేవలు నేటివరకును క్రైస్తవులు కొనసాగిస్తూనే వున్నారు. క్రైస్తవులున్నంతవరకు కొనసాగిస్తారని, ఈ సేవా పరిచర్యలు నిరంతరం కొనసాగవలసిందేనని, తద్వారా ప్రభువును మహిమపరచుటే క్రైస్తవ జీవితమని ప్రకటించు ఎందరో క్రైస్తవులు నేడు లోకాన సాక్షులుగా వున్నారు. తమ తమ బ్రతుకులలో ఈ విషయం నిరూపిస్తూనే వున్నారు. ప్రజలంతా అదే భావన కలిగి కలసికట్టుగా సహవాసం చేస్తే లోకంలో శాంతికి కరువుంటుందా? ఉండనే ఉండదు. మనమలా ఆనందంతో జీవించుటే తండ్రియైన దేవుడు కోరేదని ఆధ్యాత్మికుల అభిప్రాయం. ఆధ్యాత్మిక బోధంతా కూడా ఈ విషయమే స్పష్టీకరిస్తుంది. ఆధునిక యువత సేవాపరిచర్యలతో పాటు ఆధ్యాత్మికతను అధికశాతం అలవరుచుకుంటే మనదేశం ప్రపంచదేశాలకు మకుటాయమానంగా వర్ధిల్లుతుందనుట అతిశయోక్తికానేరదు. రాబోవు సంవత్సరంలో దేశవాసులంతా ప్రేమాదయాదాక్షిణ్యాలు ఒకరియందొకరు కనబరచుకోవాలని ఆశిద్దాం. ఆచరించుటలో ఆనందిద్దాం. లోకానికి మన ఐక్యతను చాటు సంవత్సరంగా క్రీ॥శ॥ 2008ని మలచుకుందాం. తద్వారా దేశాన్ని శాంతితో నింపి, సౌభాగ్యవంతంగా మలచుదాం. తండ్రియైన దేవుని ఆశీర్వాదాలు దేశానికిని, తద్వారా మన కుటుంబాలకును లభించునట్లు క్రీ॥శ॥ 2008ని మలచుకుందాం.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

(సంతకం) వై.కె.

---

'క్రైస్తవనాడు'లో ప్రచురించిన బైబిలుకు సంబంధించి ఎటువంటి అంశాలపైనైనా మీకు సందేహాలుంటే మాకు ఉత్తరం వ్రాసి తగు వివరణ సంపూర్ణంగా పొందండి. మీ ఉత్తరాలు, దానికి మా ప్రత్యుత్తరం కూడా ఇదే శీర్షికలో మరెందరో ఎరుగునట్లు ప్రచురించబడతాయి. మీ అడ్రసు సంపూర్తిగా ఉండాలి. ఫోన్ నెంబర్ ఉంటే తప్పక ఇవ్వాలి.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9346960601,9849134647

---

శ్రీ సూక్తి ❁ అవసరమైతే చిరిగిన చొక్కా అయినా తొడుక్కోగాని, ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం.

---

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

బైబిల్ × సైన్స్ 22

**✶ నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగా నున్నది సమస్తము నీకు (దేవునికి) సేవచేయుచున్నవి**

దేవుడు తన పనిని చేయడానికి కొంతమంది సేవకులను ఏర్పరచుకుంటారు. వారిద్వారా మిగిలిన జనాంగాన్ని మార్పు చెందించుటకు సాధనంగా వాడుకొనుట మనం బైబిలు ప్రారంభంనుండి చూస్తున్నాం. మారని వారికి నాశనం, మారినవారికి రక్షణ దేవుడు కలిగిస్తున్నారు. కొంతమంది సేవకులను దేవుని నమ్మనివారు చంపటం, హేళన చేయటం, తిట్టడం వంటివి చేసినప్పుడు దేవుడు వారిని అక్కడిక్కడే నాశనం చేసినట్లు చూస్తాం. ఉదాహరణకు "దాతాను విషయం"

**✶...యెహోవాకు ప్రతిష్ఠితుడైన అహరోనునందును అసూయపడిరి భూమి నెరవిడిచి దాతానును మ్రింగెను.**

అసూయపడినందుకు దేవుడు దాతానును వారితో ఉన్నవారిని చూపించారు. అది కూడా భూమిద్వారా నాశనం చేయించారు. అసూయపడిన వారికి శిక్ష ఒకవిధమైనదైతే దేవునిమీద తిరుగుబాటు చేయువారికి, దేవునియందు ఉన్నవారిని బాధించినవారికి, దేవుని మాటలు చెప్పనివారికి, సణుగుకొన్న వారికి రకరకాల శిక్షలను దేవుడు ప్రకృతిద్వారా చేయిస్తున్నారు. అవేంటో లేఖనాలద్వారా చూస్తే....

**దేవునిమీద తిరుగుబాటు చేసినవారు:**

**✶ ఆకాశమా, ఆలకించుము, భూమీ చెవియొగ్గుము నేను పిల్లలను పెంచి గొప్పవారినిగా చేసితిని వారు నామీద తిరగబడియున్నారు.**

ఇశ్రాయేలీయులను గూర్చి మాట లాడుతూ దేవుడు చెప్పుకోవటానికి ఎవరు లేక ఆకాశముతో, భూమితో చెప్తున్నారు. పిల్లలను పెంచి గొప్పవారిగా చేసానని అంటే వారిని ఎంత జాగ్రత్తగా దేవుడు పెంచారు ఆయన మాటలలోనే అర్థమవు తుంది. గొప్పగా పెంచినందుకు వారు దేవునికిచ్చిన ప్రతిఫలం ఏమిటంటే తిరుగ బడ్డారని దేవుడు చెప్తున్నారు.

**✶ ప్రతీకారం చేయక నేను మౌనంగా నుండను**

అని పలికిన దేవుడు వారికి ఎలాంటి శిక్ష విధించారో చూడండి.

✶ ప్రతివాడు నడినెత్తిన వ్యాధి గలిగియున్నాడు.ప్రతివాని గుండె బలహీన మయ్యెనుఅరకాలు మొదలుకొని తలవరకు స్వస్థత కొంచెమైనను లేదు.ఎక్కడ చూచినను గాయములు దెబ్బలు పచ్చిపుండ్లు అవి పిండబడలేదు. కట్టబడలేదు, తైలముతో మెత్తన చేయబడలేదు. మీ దేశము పాడైపోయెను. మీ పట్టణములు అగ్నిచేత కాలిపోయెను,మీ యెదుటనే అన్యులు మీ భూమిని తినివేయుచున్నారు.

**దేవునియందు ఉన్నవారిని బాధించినవారు:**

**✶ బాధించువారి సమూహము ఎగిరిపోవు పొట్టువలెనుండును. హఠాత్తుగా ఒక్క నిముషములోనే ఇది సంభవించును. ఉరుములతోను భూకంపములలోను మహాశబ్ధముతోను సుడిగాలి తుపానులతోను దహించు అగ్నిజ్వాలలతోను సైన్యము లకధిపతియగు యెహోవా దాని శిక్షించును**

వివరణ: వై.ఎల్.రవిరాజు


---

# కిరణ్ కృష్ణ, రియల్ ఎస్టేట్స్ అధినేత, కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

## పేదలకు దుప్పట్లు పంపిణీ, అనంతరం అన్నదానం వేలాదిగా తరలివచ్చిన పేదజనం

**✶ నా మందిరము సమస్తమైన అన్యజనులకు ప్రార్థన మందిరమనబడును**

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖ : కిరణ్‌కృష్ణ రియల్ ఎస్టేట్స్ అధినేత కృష్ణప్రసాద్ విశాఖలో గల తమ కార్యాలయ ప్రాంగణంలో క్రిస్మస్ జరిపారు. అత్యంత ఘనంగా జరిగిన ఈ వేడుకల్లో ఆయన పేదలకు దుప్పట్లు పంచారు. అసలే చలికాలం... పేదలు తండోపతండాలుగా తరలివచ్చారు. వచ్చిన వారందరూ దుప్పట్లు పొందారు. తదనంతరం వారందరికీ ప్రభువు నామాన కమ్మని భోజనాలు ఏర్పాటుచేసారు. వారం దరు ఎంతో ఆనందంతో దేవుని స్తుతిస్తూ వెళ్ళారు. కృష్ణప్రసాద్ క్రైస్తవేతరులైనను క్రిస్మస్ నాడు చేసిన ఈ ఏర్పాటు అనేక క్రైస్తవులకు కనువిప్పు కలిగించాలని అనుకోని రీతిలో ఆ త్రోవలో వెళ్ళిన కొందరు క్రైస్తవులు భావించారు. నేడు ప్రభువును ప్రార్థిస్తున్న అనేకులు లోకంలో ఎంతో ధన వంతులుగా చలామణి అవుతున్నారు. ఎందరో ప్రభువైన యేసుక్రీస్తుకొరకు, ఆయన చేయమన్న పనులకొరకు ఆలోచించుటే లేదని వారెంతో బాధతో చెప్పారు. మనవాళ్ళలో ఎందరో ప్రభువుకార్యాలుచేయుట మరచిపోతే ప్రభువు తనకార్యాలు ఇలా క్రైస్తవేతరుల రూపాన చేయించుకోగల సమర్థులనిచెప్తూ అందుకు నిదర్శనమే ఈ వస్త్రాన్నదానాలని కూడిన కొందరు క్రైస్తవులు సాక్ష్యమిచ్చారు.



అదే సమయాన అనుకోని రీతిలో అటువైపు క్రైస్తవనాడు ఎడిటర్ వై.కె.రాజు దంపతులు వచ్చారు. ఆయన వెళ్ళి కృష్ణ ప్రసాద్‌ను కలిసి కార్యక్రమ వివరాల్ని అడిగితే కృష్ణప్రసాద్ ఒకే ఒకమాట అంతటి బిజీలో కూడా చెప్పారు. అదేదనగా "ఇది మేము చేస్తున్నట్లు భావించుట లేదు. అంతా ఆ ప్రభువే చేయించారు. ఇక్కడ మేమిచ్చునవి పుచ్చుకున్నవారిలో కూడా ఆ ప్రభువే ఉన్నారు" ఆ మాట విన్న మా ఎడిటర్ దంపతులు క్రైస్తవేతరులచే కూడా తనకార్యాలు జరిపించు కుంటున్న మనప్రభువైన యేసు క్రీస్తును స్తుతిస్తూ మహిమ పరిచారు. దేవునికి అందరూ సమానులేకదా.

అందరూ ఆయన పిల్లలేకదా, క్రియలు లేని విశ్వాసము మృతమని ఈ సమయాన మనం గుర్తుంచు కొనుట అవశ్యమని జరుగుతున్న వస్త్రాన్న దాన కార్యక్రమాన్నిగూర్చి క్రైస్తవనాడు ఎడిటర్ వ్యాఖ్యానించారు. కిరణ్ క్రిష్ణ అధినేత కృష్ణ ప్రసాద్ కుటుంబం మరియు వారి సంస్థలకొరకు క్రైస్తవులు ప్రార్థిస్తే ప్రభువు కు మహిమగా వారు మరెన్నో కార్యాలు చేస్తారనుట అతిశయోక్తికాదన్నారు. వారు ప్రభువు కొరకు ముందుముందు మరెన్నో కార్యాలు చేయాలి. మన ప్రార్థనలు దేవునిలో వారిని మరింత బలపడేలా చేస్తాయని ఆశిస్తున్నాం.

ఇటువంటి కార్యాలు ఎవ్వ రు చేసినా క్రైస్తవ నాడుకు తెలిస్తే ప్రకటిస్తుంది. మరెందరో ఆ విధంగా పురికొల్పబడి ప్రభువుకార్యాలు చేయాలని భావి స్తుంది. ఈ కార్య క్రమాన్ని గూర్చి ఎటు వంటి ప్రకటనా లేక పోయినను అనుకోని విధంగా మీ క్రైస్తవనాడు ప్రతినిధి కంట బడింది. కంటపడిన మంచి కార్యక్రమాన్ని దేన్నైనా ప్రభువు మహిమార్థం ప్రకటించ కుండా ఉండగలమా? ఉండ లేము. అందు వల్ల ఇకపై కిరణ్‌కృష్ణ అధినేత కృష్ణ ప్రసాద్ మరియు వారి సంస్థ లనుగూర్చి మా ప్రార్థనలతో మేము గుర్తించు కుంటాం. మీరూ ప్రార్థించాలని ఆశిస్తు న్నాం. ప్రార్థిస్తారుకదూ..

# విశాఖలో బ్రదర్ అనిల్‌కుమార్ సేవకుల సదస్సు

**05-12-2007 సమయం ఉ॥10నుండి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం**




ప్రసంగిస్తున్న బ్రదర్ అనిల్ కుమార్

(గత సంచిక తరువాయి...)

మనం ఆయన కార్యాలను గూర్చియు, ఆయన సమస్త మానవాళికై చేసిన రక్షణను గూర్చియు లోకాన ప్రకటించ గలుగుతున్నాం. యోహానుకు ఆ అవకాశం లేదని గ్రహించాలి. అటుతరువాత కూడిన సేవకుల్ని ఉద్దేశిస్తూ మీరంతా ప్రభువునందు ఎంతో విశ్వాసంతో బలంగా సేవచేయాలన్నారు. నేనేనాడు ధనం కోసం ఆలోచించలేదని చెప్పారు. ప్రభువుకోసం మాత్రమే ఆలోచిస్తూ ఆయనకోసమే పనిచేసానని చెప్పారు. యేసుని తానెంతగానో ప్రేమిస్తానని అందరకు చెప్తుంటానని చెప్పారు. తాను ప్రభువును వెంబడించుట మొదలుపెట్టగానే ఘనతా, ధనం తనను వెంబడిస్తున్నాయని బ్రదర్ అనిల్‌కుమార్ బహుబలంగా సాక్ష్యమిచ్చారు. నిజమేకదా! ప్రభువును వెంబడించువారికి ఏంకొదువ? అన్పించక మానదు. ఇంకా ఆయన చెప్తూ తాను ఒకసారి అమెరికాలో పర్యటిస్తున్నప్పుడు "రెండింతల ఆశీర్వాదం" అను అంశంపై ప్రసంగిస్తున్నానన్నారు. అప్పుడొక యవ్వనస్థుడు తనకొరకు ప్రార్థించ మన్నారట. చాలాకాలం తమ వివాహ జీవితంలో గడచినను పిల్లలు లేరనే తమ బాధను వ్యక్తపరచారట. అందుకు బ్రదర్ అనిల్‌కుమార్ ప్రార్థించనని వారికి చెప్తే వారు ఆశ్చర్యం పడ్డారట. తాను ఎందుకు ప్రార్థించన న్నానోయని వివరిస్తూ...

యేసునొద్దకు ఎవరొచ్చినా వారికి ఏమికావాలో అవి అడిగి పొందారు. బైబిలులో అనేకచోట్ల ఈ విషయం చూస్తాం. యేసునొద్దకు వచ్చువారు వారి అక్కరలు అడిగిపొందారు. యేసుని ప్రార్థన చెయ్యమనలేదు. యేసు వారికొరకు ప్రార్థించలేదు. ఆలాగుననే మనం కూడా మనకేమి కావాలో యేసుని అడిగి పొందాలి. అందును బట్టియే బిడ్డలు లేని మీకు రాబోవు సంవత్సరంలో ఒకరు కాదు, ఇద్దరు బిడ్డల్ని దేవుడిస్తారు అని చెప్పానన్నారు బ్రదర్ అనిల్‌కుమార్. ఎందుకంటే ఆనాటి ప్రసంగం రెండింతల ఆశీర్వాదం కాబట్టి కవలలు పుడ్తారని అన్నారట. కవలల్లో ఒకరు ఆడ, ఇంకొకరు మగ అని చెప్పారట. బ్రదర్ అనిల్‌కుమార్ మరుసటి సంవత్సరం అమెరికా వెళ్ళినప్పుడు ఆ అమెరికన్ జంట కవలపిల్లలతో కన్పించారట. బ్రదర్ అనిల్‌కుమార్ ఈ విషయమై సాక్ష్యమిస్తూ ఇదంతా రికార్డు చేయబడిందని విన్నవించారు. సేవకులు ప్రభువునందు ఎంతటి విశ్వాసం కలిగి ఉండాలో, ఎటువంటి కార్యాలు చెయ్యాలో ఈ సాక్ష్యం చెబుతుంది. సేవకులు పూనుకొంటే ఆశ్చర్యకర కార్యాలు ఎన్నో చేయగలరని చెప్తూ, రాబోవు మీటింగుల కొరకు ప్రార్థించాలన్నారు. ఆలాగుననే జనవరిలో తన మీటింగు తరువాత జరుగు బ్రదర్ పాల్ దినకరన్ మీటింగుల కొరకు అందరూ ఆయత్తపడి బలపరచాలన్నారు. తాను బ్రదర్ దినకరన్ ప్రసంగాల వలన ఎంతో ఆత్మీయంగా ఎదిగానని సభాముఖంగా సాక్ష్యమిచ్చారు. చిన్నవయసు నందే ఇంతటి ఘనంగా వాక్యాన్ని ప్రకటిస్తున్న బ్రదర్ అనిల్‌కుమార్ దేవునిలో ఎంతో ఆశీర్వదింప బడినట్లు స్పష్టంగా కనబడింది. ఆయనకు మంచి స్వరం దేవుడిచ్చిన బహుమానమే. చక్కని కీర్తనలు పాడి సభను ముగించారు. ఆయన పలుకుతున్న ఒక్కొక్క పలుకు అనేకులకు వేలు కొలువులా అన్పించింది. ఎందరో పెద్దలు వేదికనలంకరించగా చిన్నవయస్కులైన బ్రదర్ అనిల్‌కుమార్ ఆశ్చర్యకర జ్ఞానంతో, విశ్వాసం యొక్క అత్యున్నత శిఖరాలకు సభకు హాజరయిన వారందరిని తీసుకెళ్ళారనుట అతిశయోక్తి కాదు.



హాజరైన కాపరులు

జనవరిలో జరుగు సభలు బహు ఘనంగా జరుగులాగున ప్రార్థించ వలసిన అవసరత ప్రతి క్రైస్తవ కుటుంబం పైనా ఉందని గుర్తెరిగి ప్రార్థించాలి. తద్వారా ఘనతా మహిమా ప్రభావములు ప్రభుకే చెందాలి. రాబోవు రోజుల్లో బ్రదర్ అనిల్‌కుమార్‌ను ఒక బలమైన సాధనంగా చిరకాలంవరకు వాడుకోవాలని ప్రార్థించుట అవసరం. జనవరిలో జరుగు సభలకు అనూహ్యంగా తరలివచ్చి ప్రభువును మహిమ పర్చాలని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# నీ క్రిస్మస్





**రెవ.డా॥ఎం.ఎ.పాల్**

(గత సంచిక తరువాయి...)

పాపము, మరణము అను సంకెళ్ళతో బంధింపబడినటువంటి మానవుని విమోచించుటకు గాను పంపబడిన వెలుగైయున్నది. పాపము, మరణము అను సంకెళ్ళతో బంధింపబడినటువంటి మానవుని విమోచించుటకు గాను పంపబడిన "స్త్రీ సంతానమే గాని పురుష ప్రమేయముతో కూడిన సంతతి కాదు. ఈ అద్భుతం జరిగేంతవరకు కూడా సర్వమానవాళిపై చీకటి తెర కప్పబడియున్నది. దేవుని ప్రతి రూపమై జగతికి వెలుగిచ్చుటకై దైవకుమారుడైన యేసుక్రీస్తును గూర్చిన శుభవార్త అను వెలుగులోనికి రాకుండా మానవుని మనోనేత్రములకు ఈ యుగ సంబంధమైన దేవత గ్రుడ్డితనము కలుగజేసింది. ఈ కారణంగా నిజమైన వెలుగైన దేవుని ఎరుగక గ్రుడ్డితనంలోనే మానవుడు మ్రగ్గిపోతున్నాడు.

మానవాళి విమోచనకైన దేవుని యొక్క ప్రణాళిక మరియు నిబంధనయు యేసు క్రీస్తు యొక్క పాపరహిత జననము, అతిదారుణమైన ఆయన మరణము మహిమాయుక్తమైన ఆయన పునరుత్థానముల యందు నెరవేర్చబడినది.

ఆదియందు వాక్యము ఉండెను. వాక్యము దేవుడైయుండెను. ఆ వాక్యమే శరీరధారిగా ఈ లోకములో జన్మించెను. వాక్యమనగా మానవుని అంతరంగములో దేవుని మాటగా ప్రవేశించే మానవ జీవన విధానంలో కార్యరూపము దాల్చుటయైయున్నది.

"నీ కొరకు రక్షకుడు జన్మించెను" అనునది క్రైస్తవ్యమునకు మార్గమును తెరిచే తాళపుచెవి వంటి వచనం. మానవాళి విమోచన కొరకైన దేవుని యొక్క సంకల్పము గూర్చి యేసు క్రీస్తు జననమునకు ముందుగానే తెలియజేయబడినది. మానవునికీ, దేవునికీ మధ్యనున్న అతి సుందరమైన సంబంధము మానవుని యొక్క అవిధేయతము, తప్పని తెలిసికూడా తప్పు చేయుట వలన తెగిపోయింది. త్యాగపూరితమైన బలి, మరియు అర్పణ మాత్రమే ఆ తెగిపోయిన సంబంధాలను తిరిగి కలుపుటకు యేసుక్రీస్తు అను వారధిగా మారాయి. "రక్షింపనేరకుండునట్లు, యెహోవా హస్తము కురుచ కాలేదు, విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు" (యెషయా 59:1,2).

ఈలాగున దేవుని నుండి వేరు కాబడి, తప్పిపోయిన మానవుడు తిరిగి దేవుని యొద్దకు తిరిగి రాగలుగుట యేసుక్రీస్తు ద్వారానే తప్ప వేరొకరు లేరు. "యేసు-నేనే మార్గమును,సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6) మానవులను నీతిమంతులుగా చేయుటకు పాపమే ఎరుగని యేసుక్రీస్తును దేవుడే పాపముగా చేసి యున్నాడు. "ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథి 5:21) "కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన ఏర్పాటును బట్టి, ఆయన తన దయా సంకల్పము చొప్పున తన చిత్తము గూర్చిన మర్మమును మనకు తెలియజేసి మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగునట్లు ఆ కృపను మన యెడల విస్తరింపజేసెను" (ఎఫెసీ 1:9).

ఇట్టి విధముగా దేవుని యొక్క దయాసంకల్పము యేసుక్రీస్తు జననము ద్వారా సర్వలోకమునకు ప్రత్యక్షపరచబడినదని యేసు క్రీస్తును గూర్చిన తేట యోహాను మొదటి పత్రికలో చిత్రీకరించాడు. ఏలయనగా ఈ పత్రిక యొక్క గ్రంథకర్త యేసు క్రీస్తును కన్నులారా చూసాడు. చెవులారా ఆయన మాటలను విన్నాడు. ఆయనను స్పృశించాడు. ఆయనతో పాటు నడిచాడు. ఆయనతో మాటలాడాడు అంతేకాదు అనేకమందిని స్వస్థపరచుటను కన్నులారా చూచాడు. ప్రజలకు బోధించుటను చూచాడు. శిలువమీద మరణించుటను చూచాడు. అంతమాత్రమే కాదు సమాధిని గెలిచి తిరిగిలేచిన యేసుక్రీస్తును చూసాడు. పునరుత్థానము చెంది తిరిగి వచ్చుటకు పరలోకమునకు ఎక్కిపోవుటనూ చూసాడు. పరిపూర్ణమైన సంతోషమును ప్రజలు అనుభవించవలెనని ఈ అద్భుతమైన సత్యము ప్రకటించబడుచునే యున్నది.

మానవుని యొక్క నిత్యజీవమును గూర్చిన నిశ్చయత యేసు క్రీస్తును గురించిన ఆయన నీకేమైయున్నాడో అనుదాని పైన, ఒప్పుకోలుపైన ఆధారపడి ఉంటుంది. యేసు క్రీస్తు యొక్క శిష్యుడైన పేతురును "నన్ను గూర్చి నీవేమనుకుంటున్నావు" అని అడిగినప్పుడు "నీవు సజీవుడైన దేవుని కుమారుడవు" అని జవాబిచ్చాడు (రోమా 10:9). (మత్త 16:16)

యేసుక్రీస్తు అడిగిన ఆ ప్రశ్నకు నీవిచ్చిన జవాబును బట్టే నీ నిత్యజీవము యొక్క నిశ్చయత ఆధారపడి ఉంటుంది.

**మానవాళి విమోచనకైన దేవుని యొక్క ప్రణాళిక మరియు నిబంధనయు యేసు క్రీస్తు యొక్క పాపరహిత జననము, అతిదారుణమైన ఆయన మరణము మహిమాయుక్తమైన ఆయన పునరుత్థానముల యందు నెరవేర్చబడినది.**

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ మెట్రిక్ లెవెల్ ఎగ్జామినేషన్-2008

*క్రైస్తవనాడు ప్రతినిధి: హైదరాబాద్: స్టాఫ్ సెలక్షన్ కమిషన్, దక్షిణ ప్రాంతం, చెన్నై వచ్చే ఏడాది మార్చి 30వ తేదీన కేంద్రప్రభుత్వ పలు మంత్రిత్వశాఖలు, విభాగాలు, కార్యాలయాల్లో గ్రేడ్-సి, డి స్టెనోగ్రాఫర్లు లోయర్ డివిజన్ క్లర్కు (ఎల్‌డిసి)ల నియామకం కోసం కంబైన్డ్ మెట్రిక్ లెవెల్ ఎగ్జామినేషన్-2008ను నిర్వహిస్తున్నది. 2008 ఆగస్టు1 నాటికి మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన పరీక్ష పాసైన అభ్యర్థులు ఈ పరీక్షకు అర్హులు. అభ్యర్థులు 2008 ఆగస్టు 1 నాటికి 18-27 సంవత్సరాల మధ్య వయసు కలిగివుండాలి. రిజర్వ్ కేటగిరి, ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితిలో సడలింపు కలదు. దరఖాస్తులను ఈనెల 14వ తేదీలోగా రీజనల్ డైరెక్టర్ (ఎస్ఆర్), స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రెండవ అంతస్తు, ఇ.వి.కె.సంపత్ బిల్డింగ్, కాలేజీ రోడ్డు, చెన్నై-600006కు పంపించాలి. దరఖాస్తులు కమిషన్ వెబ్‌సైట్* www.sscsi.gov.in *నుంచి పొందవచ్చు.*

ఆహ్వానం
సత్యారాధన
ప్రతి ఆదివారం సాయంత్రం 5:30 గం॥లకు
అగాపే ఫుల్ గాస్పెల్ చర్చ్
పెందుర్తి

వివరాలకు : పాస్టర్ బొరుసు ఇశ్రాయేలు,
అగాపే ఫుల్ గాస్పెల్ చర్చ్, బజాజ్ వరుణ్ మోటార్స్ భవనం వెనుక ఇల్లు, పెందుర్తి జం.-73
సెల్ : 9951353177

# చాకిరేవు

- ఎడిటర్

## ★ ప్రభువైన యెహోవా ఆజ్ఞఇచ్చియున్నాడు, ప్రవచింపకుండువాడెవడు?

మీకప్పగింపబడిన విశ్వాసులపై అధికారులుగా ఉండొద్దన్నారు దేవుడు. వారిని మందతో పోల్చి మిమ్ము మందకు మాదిరిగా ఉండమన్నారు. వారిని గూర్చి దేవునికి లెక్క అప్పగించవలసిన బాధ్యత మీమీదుందని బహుజాగ్రత్త కలిగి సేవచేయాలి. సేవాభారంతో సేవచేసి ప్రభుత్వం వల్లను, అనేక సహోదరుల వల్లను ఘనపరచబడు చున్నవారెందరో మనకు సజీవ సాక్షులుగా కనబడుతున్నారు. వారిని, వారి జీవన విధానాన్ని ఆలోచిస్తూ మన బ్రతుకులను క్రీస్తునందు వాక్యం ద్వారా మలచుకోవలసిన అవసరత ఎంతైనా ఉంది. అటువంటివారితో స్నేహం దేవుని దృష్టిలోను, మనుష్యుల దృష్టిలోను మనల్ని కూడా గుర్తింపజేస్తుందని ఎరుగుదాం. అందుకోసం నేటి నుండే సిద్ధపడాలి. ఆలాగున సిద్ధపడి సేవ జరిగించువారు వారి సేవను కడవరకు కాపాడుకోవాలి. అందుకు ప్రతినిత్యం దేవుని పనిచేయాలి. దేవుని వేడాలి ఆలాగున మనముంటే అంతము వరకు అంటే ప్రభువు రాకడ ఆలస్యమైతే మన యాత్ర భూమిపై ముగియు వరకు లేక ప్రభువు వస్తే అప్పటివరకు, ప్రభువే మనల్ని స్థిరపరచి నడిపిస్తారని వాగ్దానం పొందినవారమే మనము. ఆ వాగ్దానం మనయెడల నెరవేరును గాక! ఆమెన్

**★ మంచి ఫలములు ఫలింపని ప్రతి చెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు.**

మనం మంచి ఫలాలను ఫలిస్తే అంతము వరకు దేవుడే మనల్ని స్థిరపరుచును. కాబట్టి మనబ్రతుకు దినములన్నియు మంచి ఫలాలు దేవునికై ఫలించునట్లు మలచుకుందాం. అట్టి విధంగా తమ జీవితాలను చక్కదిద్దుకొంటూ బ్రతుకు వారందరూ అభిషేకించబడిన వారే. వారికున్న అభిషేకాన్ని లోకానికి ప్రస్ఫుటంగా కనబర్చువారే. ఈ మాత్రం తెలియని అమాయ కులు కూడా అక్కడక్కడ కనబడ్డారు. "వీరి ఆలోచనలలో" అభిషేకం పొందిన వారంటే కేవలం కాపర్లని మాత్రమే నమ్ముతారు. పాస్టర్లను, సేవకులను అభిషేకం పొందని వారనుట నా అభిమతం కాదు గాని వారు దేవుని యెడల యధార్ధంగా జీవిస్తూ సేవా పరిచర్యలు జరిగించాలి. ఆలాగున జరిగించువారిని తప్పు పట్టి విమర్శించువారికి దేవుడు శ్రమలు కల్గించ వచ్చునేమో గాని సేవాపరిచర్యల ముసుగులో ఆమాయక క్రైస్తవ ధనవంతుల్ని దోచుకొని తమ కొరకు మాత్రమే ఆస్థులు కూర్చుకొను వారిని లేఖనం ప్రకారం హెచ్చరిస్తూ సరిచేయు వారికి దేవుడు శ్రమలెందుకు కల్గిస్తాడు? ఆలోచించండి! ఎన్నటికిని లేఖన ప్రకారం బుద్ధి చెప్పి గద్దించు వారిని దేవుడు ఏమి శ్రమపెట్టడు గాని వారిని తన యందు దినదినం ఆశీర్వదిస్తూనే దేవుడు తనకు మహిమను వారి ద్వారా వారి కుటుంబాల ద్వారా తెచ్చుకొనుటకు ఇష్టపడతారనేది లేఖన సత్యం. ఇది అందరూ ఎరుగుట అవశ్యం. ప్రియులారా! ఇందుకు నేను నా కుటుంబమే సాక్ష్యం. క్రీ॥శ॥2004 నుండి కరపత్రాలు వ్రాసినది మొదలు నాకు ఎన్నో ఆటంకాలు కరపత్రాలు రాస్తే మా సంఘానికి రావద్దన్నారు. వారి సంఘానికి వెళ్ళుట మానేసాను గాని దేవుడు నా యందు జరిగిస్తున్న క్రియలను బట్టి కరపత్రాలు ఎన్నో వ్రాసాను. అవన్నియు హెచ్చరికాపూర్వకంగా ఉంటాయి. లేఖనాలను మాత్రమే ఘనపరుస్తాయి. ఆ సంఘం తరువాత వేరొక చోటికి నడిపిన దేవుడు అక్కడ నాకు కొంత నేర్పించాడు. అక్కడనుండి క్రీ॥శ॥2006 లో బయటకు నడిపిన దేవుడు ఇదిగో మీరిప్పుడు చూస్తూ చదువుచున్న క్రైస్తవనాడు పత్రిక ఎడిటర్ స్థాయి వరకు నడిపించాడు. ఇప్పుడు చెప్పండి ప్రియులారా! ఆనాడు మొదటే నేను వ్రాయుట మానివేస్తే నేడు ఇట్టిస్థితి దేవుడు నాకిచ్చియుండే వారా? ఆలోచించండి! దేవునిని మాత్రమే ఘనపరుస్తూ ఉంటాను కాబట్టి నేను ఎవర్ని విడువవలసివచ్చినను విడిచిపెట్టుటకు జంకను. ఎందుకంటే ఈసంఘాలను నడుపు వారెందరో లోక మర్యాదలను పాటించు వారిగానే కనబడ్డారు. దేవుని ప్రణాళిక లోకానికి భిన్నంగా ఉంటుంది. అమ్మో! ఈ స్నేహాలు విడిచి పెట్టి నేను ఎక్కడికెళ్ళాలి అని ఆనాడు ఆలోచిస్తే నేను నా కుటుంబం అక్కడే ఆగిపోయి ఉండేవారము. ఎందుకంటే మా కప్పటికి క్రైస్తవజీవితం ఇంకా అలవాటు కాలేదు అయినను సంఘపెద్దయైన వారు వెళ్ళమన్నారు. నేను కరపత్రాలు వ్రాయకూడదన్నారు. క్రీస్తునిగూర్చి మాత్రమే నేను నా కుటుంబం ఆనాడు ఆలోచించాము. వ్రాయుట తెలియని నాచే దేవుడు చేయించిన ఈ కరపత్ర రచనను విడువకూడదు అనే స్థిర నిర్ణయాన్ని కలిగి మేము ఎంతో భాదతో సంఘాన్ని విడిచాము. దేవునిని మాత్రం విడువ లేదు. ఆనాటి నుండి కరపత్ర రచనల ద్వారా ఎందరో దుర్బోధకుల్ని, అవిశ్వాసుల్ని, ధనాపేక్షా పరుల్ని, దేవుని వాక్యానికి బదులు కాకమ్మ కధలు చెప్పు వారిని ఖండిస్తూనే ఉన్నాను. నేడైతే దేవుని నడిపింపు వలన నేనేమైయున్నానో మీకు ప్రత్యేకించి చెప్ప నక్కరలేదు. ఆనాడు నన్ను కాదన్న వారెందరో నేడు నన్ను కావాలనుకుంటున్నారు. వారి సంఘాలకు ఆహ్వానించారు. నేడు క్రైస్తవనాడు ఎడిటర్ మా సంఘసభ్యులు, వారి పిల్లలకు మేము బాప్తిస్మం ఇచ్చు అవకాశం ప్రభువు మాకిచ్చారు అనే సాక్ష్యం వారు చెప్పుకొనుట ప్రభువైన యేసు క్రీస్తు నందు దేవుడు మాకిచ్చిన భాగ్యంగా మేము భావిస్తున్నాం. క్రైస్తవనాడు మొదలైన నాటినుండి ఇప్పటివరకు నేను ఎక్కడా ఈ విషయాలు వ్రాయలేదు. ఇప్పుడు వ్రాయుటెందుకు అని అను కుంటే నాలా ఎందరికో జరగవచ్చు అటువంట ప్పుడు ఎటువంటి అలజడికి లోను కాక ప్రభువు ఆనుకొంటే ఆయనే మనల్ని స్థిరపరచి నడుపును. అప్పుడే మనల్ని మొదట్లో కాదన్నవారే మనల్ని గూర్చి మంచి సాక్ష్యం ఇచ్చునట్లు ప్రభువు చేస్తారు. ఆనాడు మనల్ని కాదన్నందుకు వారు ఎంతో బాధపడుటకు అవకాశముంటుంది. కరపత్రాలు వ్రాసినప్పటి నుండి నేటి వరకు ప్రభువు పనిలో నేను యధార్ధంగానే ఉన్నానని నిర్భయంగా చెప్ప గలను. క్రీస్తులో తక్కువ వయసు గలవారమైనను నాతో కూడా నా కుటుంబం "దేవుని వాక్యంలో బలవంతులవుతున్నామని" సాక్ష్య మిచ్చుటకు సంకోచించం. అదే కారణం ఒకనాడు నన్ను విబేధించిన వారందరూ నేడు నాతో మంచి స్నేహితులుగా ఉంటున్నారు. వారి ఆప్యాయ తానురాగాల్ని మాయందును తద్వారా క్రైస్తవనాడుకును పంచుతూ మా కొరకు ప్రార్ధిస్తున్నారు. క్రైస్తవజీవితమంటే "క్రీస్తు కొరకు" శ్రమలను అనుభవించు వారైనట్లున్నను లోకం దృష్టిలో నిర్భయ జీవితం గడపగలగాలి. మన బ్రతుకులో యదార్ధత చూపాలి. ఎందుకంటే

**★ "తన యెడల" యదార్ధహృదయము గలవారిని బలపరచుటకై యెహోవా కను దృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది.**

పైవాక్యం ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. దేవుని యెడల యధార్ధత ఉండాలంటోంది. అపుడు దేవుడే బలపరుస్తాడు. మనల్ని ఎవరేం చేయగలరు? దేవుని"కనుదృష్టి" మనం యధార్ధంగా ఉంటే మనపై ఉంటుంది. దేవుడు ఎల్లప్పుడు మనల్ని చూస్తున్నాడని తెలుసుకొనుట కంటే భాగ్యం ఇంకొకటుంటుందా? ఉండదు ప్రియులారా. దేవుడు కలకాలం మనవైపు చూచుటే మనకు ఐశ్వర్యం. అలా చూడలని ఆశిద్దాం

-ఆమెన్.

# మనం దైవజనులమే

## ★ సిద్ధుడైన ప్రతివాడును తన బోధకుని వలె ఉండును

## క్రైస్తవులైన ప్రతివారు క్రీస్తునందు దేవుని వలన అభిషేకించబడిన వారే!

---

**బైబిల్ ప్రామాణికంగా సంచలనాత్మక వివరణ**

**★ జ్ఞానము జ్ఞానమని దాని సంబంధులందరిని (పిల్లలందరిని) బట్టి తీర్పుపొందుననెను**

**✦ మనుష్యులు పరలోకానికి లేక నరకానికి వెళ్లుటకు తీర్పు ఎప్పుడు జరుగుతుంది ? ✦ఇప్పటివరకు చనిపోయినవారు ఎక్కడున్నారు ? ✦క్రీస్తులో చనిపోయినవారు ఎప్పుడు లేస్తారు ? ✦పాతాళానికి పోయినవారు ఎవరు ? ✦పాతాళంలో బోధలుంటాయా ? ✦పరలోకం/పరదైసులలో ఎవరున్నారు? ఎవరైనా అక్కడకు ఎలా వెళ్తారు? ఎప్పుడు వెళ్తారు ? ✦ చనిపోయినవారు మరలా కనబడతారా ? దెయ్యాలవుతారా ? ✦క్రీస్తు వచ్చునపుడు ఆయనతో వచ్చువారెవరు ? ✦ మత్తయి సువార్తలో రాజుకు కుడిఎడమ పక్కనున్న వారెవరు ? అక్కడ జరుగుతున్న తీర్పు యొక్క సంపూర్ణ వివరణ**

ప్రతి వివరణ సంచలనమే... సంక్లిష్టమే... లేఖనానుకూలంగా ఉంటుంది. చదివినవారు మరెందరికో వివరించాలని మా కోరిక. మీ ప్రార్ధనలే మేము లేఖనాలు వివరించుటకు బలమైన సాధనాలు. క్రైస్తవనాడు కొరకు ప్రార్ధించండి.

---

# తెలుసుకుందాం!

## సైన్స్

- ❖ కఠినజలంను వేడిచేసినప్పుడు పాత్రపై తెల్లనిపొర కాల్షియం మెగ్నీషియం కార్బోనేట్‌లు ద్వారా ఏర్పడుతుంది.
- ❖ బట్టలు ఉతికే సబ్బు ఫాటి ఆమ్లాల సోడియం లవణాల మిశ్రమం.
- ❖ జంతుసంబంధిత బొగ్గును ఎముకల నిర్వాసిత స్వేదనంతో తయారుచేస్తారు.
- ❖ నల్లనికాగితం సూర్యకాంతిని సులభంగా శోషించుకొనుటకు, ఫిల్ము డెవలప్‌మెంట్‌కు సహకరిస్తుంది. అందువల్ల ఫోటోగ్రాఫిక్ ప్లేటులను నల్లకాగితంలో ఉంచుతారు.

## క్రీడలు

- ❖ భారత క్రికెట్ జట్టు తన మొదటి టెస్ట్‌మ్యాచ్‌ను ఇంగ్లండ్‌తో జూన్ 25, 1932న లార్డ్స్‌లో ఆడింది.
- ❖ 2007 సెప్టెంబర్ లో బ్రటన్ నందు నిర్వహించిన చీరల డిజైనింగ్ పోటీలో నీలేష్ మిస్త్రీ మొదటిస్థానంలో నిలిచారు. ఈయన ప్రవాస భారతీయుడు.
- ❖ అతి ఎక్కువ వయస్సులో (37 సం॥) కెప్టెన్ అయిన వ్యక్తి అనిల్‌కుంబ్లే.
- ❖ స్పినర్లలో భారత కెప్టెన్ అయిన మూడో వ్యక్తి కుంబ్లే.

## చరిత్ర

- ❖ అక్బర్ చేతిలో పరాజితుడైన మాళ్వాపాలకుడు 'బాజ్‌బహదూర్'
- ❖ అక్బర్ నెదిరించి వీరమరణం పొందిన గోండ్వానా రాణి "రాణి దుర్గావలీ"
- ❖ గుజరాత్‌పై సాధించిన విజయానికి చిహ్నంగా అక్బర్ 'బులందర్‌దర్వాజా'ని నిర్మించాడు.
- ❖ హల్దీఘాట్ యుద్ధంనందు అక్బర్ తరపున పాల్గొన్నసేనాని "రాజామాన్‌సింగ్"
- ❖ యురేనస్‌ను 1781లో విలియం హెర్‌సెల్ కనుగొన్నారు.

## జి.కె.

- ❖ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌కు ఊల్వర్ హాంప్టన్ విశ్వవిధ్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.
- ❖ ప్రపంచంలో అతి పెద్ద రిటైల్ వ్యాపారి శ్యాంవాల్టన్.
- ❖ మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీగా వ్యవహరిస్తున్న భారతీయ మహిళ నీలమ్ ధావన్.
- ❖ ఇండియా ప్రపంచంలోనే అతిఎత్తైన ప్రాంతంలో ఎటిఎంను కలిగి ఉన్న దేశం.
- ❖ ప్రతిభాపాటిల్ మన దేశ రాష్ట్రపతిగా ఎన్నికైన తొలి మహిళ.

---

## చందా మరియు ప్రకటనదారులకు క్రైస్తవనాడు ఇస్తున్న అపూర్వ అవకాశం

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్న వారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. పంపుతారు కదూ!

ఇప్పటికే పై విధంగా అనేకులు సహకరించుట ద్వారా సువార్త చేయువారిలో వారూ వున్నారని, మరెందరికో సాక్ష్యమిస్తూ, ఇంకొందరిని కూడా క్రైస్తవనాడు ఫ్యామిలీగా మారుస్తున్న వారి అభిమానానికి మా జోహార్లు. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోతే మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి. మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో పాటు ప్రచురిస్తాం **ఉచితంగా**. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరని గుర్తుంచుకోండి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్ధసంవత్సర చందా : రూ. 100/-*

పంపవలసిన చిరునామా

□□□□□□□ : □□□□□□, □□□□□□□□□□□□□□□, 17□108, □□□□□□ □□□□□□ □□□□□□,
□□□. □.□. □.□□□ □□□□□□□□, □□□□□□□□□□□□□□□ □□., □□□□□□□□ 530040 .
□□□□ : 9346960601, 9849134647, 9393121588, 9866113513

ఎడిటర్, క్రైస్తవనాడు 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

## డియర్ ఎడిటర్...

క్రైస్తవనాడును మ మీ పత్రికగా ఆదరించి ఉత్తరాల ద్వారాను, ఫోన్ల ద్వారాను ఎస్.ఎమ్.ఎస్‌ల ద్వారాను అనేక విషయాలు చర్చిస్తూన్న పాఠకులకు కృతజ్ఞతలు. ఆ విధంగా మీరంతా మా పై చూపుతున్న ప్రేమాభిమానాలను బట్టి దేవునికి స్తోత్రములు. ఇకపై కూడా మీరిలాగే ఆదరణ కనపరచాలని ఆశిస్తున్నాం. మీ ఉత్తరాలకై వేచిఉన్నాం. మీ ఉత్తరాలు మాకెంతో ఆనందాన్నిస్తాయని పత్రికాముఖంగా తెలియజేస్తున్నాం, వాటికి మేమిచ్చు సమాధానాలు మన సంతోషాన్ని ప్రభువునందు పరిపూర్ణం చేస్తాయని మా ప్రగాఢ విశ్వాసం. క్రైస్తవనాడు కొరకును, రాబోవు "ఆశీర్వాదం" మంత్లీ మేగజైన్ కొరకును మీరంతా ప్రార్ధనా సహకారాలు అందించాలని ఆశిస్తూ తెలియజేస్తున్నాం. ప్రార్థిస్తారు కదూ....

మీ ఎడిటర్.

గమనిక : డియర్ ఎడిటర్ శీర్షిక యదాతథంగా జనవరి సంచిక నుండి ప్రచురితమౌతుంది.

## ఎఎన్ఆర్ షాపింగ్‌మాల్ క్రిస్మస్ వేడుకలు



క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖపట్నం ద్వారకా నగర్‌లోగల ఎఎన్ఆర్ షాపింగ్‌మాల్‌వారు సాయంత్రం పూట జరిపారు. ప్రొ॥ శ్యామ్ కుమార్, బైబిల్ కాలేజీ కరస్పాండెంట్ వాక్యబోధన చెప్పారు. అనంతరం కూడిన కాపర్లకు క్రిస్మస్ సందర్భంలో షాపింగ్‌మాల్ అధినేతలు గిఫ్టులు ఇచ్చారు. అత్యధిక శాతం విశాఖలోనున్న యుపిఎఫ్ డబ్ల్యుఎకు చెందిన కాపర్లు పాల్గొన్న వారు ట్రాఫిక్ అంతరాయం లేకుండా జరుగుటకు సహకరించారు. ఎఎన్ఆర్ షాపింగ్‌మాల్ వారు రాబోవురోజుల్లో ప్రభువుకొరకు ఎన్నోకార్యాలు చెయ్యాలని కూడిన కాపర్లు ఆశిస్తూ ప్రార్థించారు.

### ఎం.సరోజిని దేవదాస్ దంపతుల ఆధ్వర్యంలో

## టు వరల్డ్స్ పబ్లిక్‌స్కూల్ వార్షికోత్సవం మరియు క్రిస్మస్ వేడుకలు

### ముఖ్య అతిథిలుగా అనకాపల్లి వాస్తవ్యులైన బ్రదర్ సుబ్బారెడ్డి దంపతులు

క్రైస్తవనాడు ప్రతినిధి, అచ్యుతాపురం: 'క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్స్' మినిస్ట్రీ ఆధ్వర్యంలో నడపబడుచున్న టు వరల్డ్స్ పబ్లిక్‌స్కూల్ వార్షికోత్సవ వేడుకలతో



పాటు క్రిస్మస్ వేడుకలను కూడా జరిపారు. అనకాపల్లి వాస్తవ్యులు, రాజకీయ ప్రముఖులు వెరసి క్రైస్తవులైన సుబ్బారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా వేడుకల్లో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు బి. అచ్యుతరామారావు ఈ సంవత్సరానికి సంబంధించిన స్కూలు వివరాలు తెలియజేశారు. స్కూలు మొత్తం పిల్లలు 600 మంది అయితే, అందులో 200 మంది హాస్టలునందుండి ఉచితంగా చదువుకుంటున్నారని చెప్పారు. బేబీ క్లాసు నుండి 10వ తరగతి వరకు పిల్లలెందరో పాటలకు సందర్భోచితంగా నృత్యాలు చేసి ఆహూతులను అలరిం చారు. పరిసర ప్రాంతాలైన సుమారు 15 గ్రామాల నుండి పిల్లలు తమ బస్సులపైనే వస్తా రని తెలిపారు. అన్నింటా తమ స్కూలు నందు తక్కువ ఫీజులే తీసుకుంటా మని చెప్పారు. ఆనాటి వేడుకల్లో గ్రామాల నుండి ఎందరో తల్లి దండ్రులు వచ్చి పాల్గొని వేడుకను విజయ వంతం చేశారు. స్కూలులో ఇప్పటికి 21 మంది టీచర్లు వున్నారని, ప్రధానోపాధ్యాయులు



చెప్పారు. పిల్లలకు నేటి ప్రోగ్రామ్‌లో తర్ఫీదునిచ్చి, వారితో సహా టీచర్లందరూ పాల్గొని వేడుకలకు వన్నె తెచ్చారు. సుబ్బారెడ్డి దంపతులు వయసులో పెద్ద వారైనప్పటికీ మొదటి నుండి చివరివరకు ఉండి తమయందున్న క్రీస్తుప్రేమను చాటారు. సరోజినీ దేవదాస్ దంపతులపై వారికున్న అనురాగాన్ని సుబ్బారెడ్డి దంపతులు చూపారు. బ్రదర్ దేవదాస్ మాట్లాడుతూ 7వ తరగతి వరకు వున్న గవర్నమెంట్ అప్రూవల్ ఈ సంవత్సరం 10వ తరగతికి కూడా రావాలని ఆశిస్తున్నామన్నారు. వారికి పిల్లలపై గల అవ్యాజమైన ప్రేమానురాగాలను బట్టి ప్రభువు వారికి ఆ సహాయం దయచేయాలని ఆశిస్తూ ప్రార్థించవలసిన అవసరత సేవాభారం గల క్రైస్తవులందరికినీ ఉందని ఎరిగి ప్రార్థిద్దాం. ఆనాటి వేడుకల్లో బ్రదర్ దేవదాస్ వాక్యం ఇంగ్లీషులో చెప్పారు. తెలుగు లోనికి సిస్టర్ సరోజినీ దేవదాస్ అనువదించారు. ఆయన వాక్యం చెబు తూ మరోప్రక్క తమ జీవిత సాక్ష్యం చెబు తున్న వైనం కూడినవారికి ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుం దనుట లో సందేహమేలేదు. "సువార్త" అన్యులకు ఎలా అందించాలోననే విషయం ఆయన తన బోధలో రుచి చూపించారు. యేసుక్రీస్తుని అందరికిని సులువుగా అర్థమగురీతిలో ఎంత చక్కగా వివరించవచ్చో తెలిసి ందని కూడిన కాపర్లు చెప్పుకుంటూ దేవుని మహిమ పరిచారు. సిస్టర్ సరోజినీ దేవదాస్ తెలుగులో తర్జుమా ఆత్మీయంగా చేశారు. చివరలో ఆమె చక్కని పాట పాడి వినిపించారు. ఆమె క్రీస్తుని ఘనపరచు పాటలు వ్రాసారని, వాటిని అనేక మీటింగులలో చక్కని స్వరంతో పాడేవారని అక్కడున్న కాపర్లు సంతోషంతో క్రైస్తవనాడుకు తెలిపారు. విశాఖలో పెద్ద మీటింగు లేవైనా జరిగితే ఆమె పాటలేనిదే జరిగేది కాదని వారు సాక్ష్యమిచ్చారు. ఇంత గొప్ప సాక్ష్యము కలిగిన వారినందరిని గూర్చి మరెందరికో తెలియజేయుటలో క్రైస్తవనాడు ఆనందిస్తుంది.

తదుపరి సంచికల్లో చదవండి!





# యేసుక్రీస్తు ఆశీర్వాద పండుగలు

2008 జనవరి 11,12,13 తేదీల్లో
ప్రతిరోజు సాయంత్రం 5.30 గం॥లకు
ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్
స్టేడియం, విశాఖపట్నం

వాక్యోపదేశకులు
బ్రదర్ అనిల్‌కుమార్ గారు
అంతర్జాతీయ సువార్తికులు, హైదరాబాద్


ప్రేమతో ఆహ్వానించువారు :
అనిల్ వరల్డ్ ఇవాంజలిజం ప్రతినిధులు
వివరాలకు : 9246692077


# విశాఖ ప్రార్థన ఉత్సవములు

2008 జనవరి24 నుండి 27 వరకు సాయంత్రం
5.30గం॥కు ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్
స్టేడియం, విశాఖపట్నం

✩ప్రత్యేక ప్రార్థనలు చేయబడతాయి ✩ ప్రవేశం ఉచితం
వివరాలకు : *ప్రార్థన ఉత్సవముల కార్యాలయం,*
*డోర్ నెం.9-16-13, సిబిఎం*
*కాంపౌండ్, విశాఖపట్నం-3*
*సెల్ : 9949161367, 98481 55550,*
*0891-6632919*
ప్రసంగీకులు :
డా॥ పాల్ దినకరన్
సహోదరి ఇవాంజెలిన్ పాల్ దినకరన్



## నూజివీడులో ఐఐఐటికి ముఖ్యమంత్రి శంకుస్థాపన

*క్రైస్తవనాడు ప్రతినిధి నూజువీడు:* దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోని మూడు వేర్వేరు ప్రాంతా ల్లో ట్రిపుల్ ఐ.టిలను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వెల్లడించారు. నూజివీడులో ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు ఎమ్మెల్యే మేకాప్రతాప్‌అప్పారావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నూజి వీడులో శంకుస్థాపనకు నోచుకున్న ట్రిపుల్ ఐ.టి 2014 నాటికి 12వేల మంది విద్యార్థులకు విద్యను అందించే ప్రధానమైన కూడలి అవుతుందన్నారు. దీనికోసం 900 కోట్ల రూపాయలు కేటాయి స్తున్నామని, వచ్చే బడ్జెట్‌లో 150 కోట్ల రూపాయలు కేటాయించి పనులు వేగవంత మయ్యేలా చేస్తామన్నారు. ఇక్కడ నెలకొల్పే ట్రిపుల్ ఐటికి, కేటాయించే బడ్జెట్ ఒక యూనివర్శిటీ బడ్జెట్ కంటే ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. నాణ్యమైన విద్యను పొందడానికి కోస్తాలోని విద్యార్థులందరికీ ట్రిపుల్ ఐ.టి ఎంతో అందుబాటులో ఉంటుదన్నారు. పదోతరగతి పూర్తయిన తర్వాత ఏడాదికి రెండు వేల మంది చొప్పున ఇక్కడ చదువుకునే అవకాశం అందు బాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. గడచిన మూడున్నరేళ్ల తమ పదవీకాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నామని అన్నారు. చివరి ప్రాంతాలకూ సాగు నీరు అందించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును వచ్చే నాలుగేళ్ళలో పూర్తిచేస్తామని చెప్పారు. చారిత్రాత్మకమైన బందరు పట్టణానికి పూర్వవైభవం తీసుకు రావడానికి పోర్టు నిర్మాణమ మార్గమని, దీనికి నెలరోజుల్లోగా పునాది రాయి వేస్తామన్నారు. కోస్తాలో బందరును ముఖ్య నగరంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొణిజేటి రోశయ్య, ధర్మాన ప్రసాదరావు, మండలి బుద్ధప్రసాద్, పిన్నమనేని వెంకటేశ్వరరావు, దామోదరరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-24

- ఎడిటర్

✶ మీరు క్రీస్తుతో కూడ లేపబడినవారయితే పైనున్నవాటినే వెదకుడి

## లార్డ్ సర్వెంట్సా..? ల్యాండ్‌లార్డ్సా..?

(గత సంచిక తరువాయి...)

**భూమియు దాని సంపూర్ణతయు లోకమును దాని నివాసులును యెహోవావే**

దేవుని కలిగియుండుటే భాగ్యమని వీరికి తెలిసేదెప్పుడు? దేవుని మాటలే భాగ్యమని వీరు గుర్తించుటెప్పుడు? వీరి కంటికి కట్టిన పొరలు వీడేదెన్నడు? మొదలుగు ప్రశ్నలు భక్తిపరులైన, పండితులైన క్రైస్తవులెందరో ప్రశ్నిస్తుంటారు. వీరికి విదేశీయులైనా, స్వదేశీ ధనవంతులైనా ఇచ్చేది సేవరకొకు మాత్రమే! వీరికిస్తూ వీటితో మీరు ఆస్తులు కొనండి, వస్తు వాహనాదులు కొనండి, వాటితో మీరును, మీ కుటుంబమును ఎంజాయ్ చేయండి అని మాత్రం చెప్పరు, చెప్పలేరు. ఆలాగున సహాయమందించువారు భూమిపై ఎవరూ ఉండరు. వున్నా అది సహాయం అనిపించుకోదు. వారికి ఎక్కువై వీరికిస్తున్నట్లు తలంచవచ్చు. అలాగున అవి కూర్చుకొనువారిని గూర్చి లేఖన మేమంటుందో చూడమని చెప్తుంటారు పండితులు.

✶ **న్యాయవిరోధముగా ఆస్తి సంపాదించుకొనువాడు తాను పెట్టని గుడ్లను పొదుగు కౌజుపిట్ట వలె నున్నాడు. సగము ప్రాయములో వాడు దానిని విడువవలసి వచ్చును. అట్టివాడు కడావట వాటిని విడుచుచు అవివేకిగా కనబడును.**

లేఖనమెంత చక్కగా ఉందో మీరూ చూశారు. వీరికి క్రీస్తు కొరకు ఉచితంగా ఇవ్వబడిన ధనం, క్రీస్తుకొరకు వాడితే న్యాయం. వాడకపోతే న్యాయానికి విరోధం. అనగా అధ్యాయం నేడు ఎందరో పైవాక్యంలోని వాని వలె అవివేకులుగా మారి లోకాన్ని వీడి వెళ్లిపోతున్నారు. ఇన్ని లేఖనాలు తెలిసిన మనము వానిలా వెళ్తే వానికి, మనకి వున్న తేడా ఏమిటి? కాబట్టి లేఖనాలయందు ఆసక్తి కలిగి తెలుసుకుందాం. తెలుసుకున్నది మరెందరికో తెలియని వారికి తెలియజేద్దాం. ఆలాగుచేయుటే మనకు మన కుటుంబాలకు, తద్వారా మన వల్ల దేవుని మాటలు విన్నవారికి, వారి కుటుంబాలకు మేలు కలుగుతుందనుట సుస్పష్టం. ఆవిధమైన జీవితాలు క్రైస్తవులందరు గడపాలని కోరుకుందాం! ప్రార్థిద్దాం!

✶ **నేను దేవునియందు నమ్మికయుంచియున్నాను. నేను భయపడను నరులు నన్నేమి చేయగలరు?**


నగర నడిబొడ్డుల్లోను, శివారు ప్రాంతాలయందును ఎకరాలకు ఎకరాలు ఆస్తులు నిరుపయోగంగా ఉంచినవారి వివరాలు త్వరలో! మీకును తెలిసిన వివరాలుంటే మాకు పంపండి. ఉచితంగా ధనం పొందినది సేవ కొరకని తెలియ జేయండి.

రియల్టర్లలా మారుటకు కాదని గుర్తెరుగునట్లు చేయండి. దేవుని కృపంటూ విలాస వంతమైన కార్లలో ఊరేగుట కాదని గుర్తు చేయండి. పరిచర్య నిమిత్తం వాడుటకు ఎంత అవసరమో అంతవరకు మాత్రమే ఆస్తులు ఒడాలనేది లేఖన సత్యమని చెప్తున్న బైబిలు పండితుల మాటను గౌరవిం చాల్సిన సమయం ఆసన్న మైందని తెలుసుకోవాలి. మీరు మాకు తెలుపునదేదైనా మనందరి మేలు కొరకేయని గుర్తెరగండి.

క్రీస్తుకొరకు ఇవ్వబడిన దాన్ని దుర్వినియోగపరచు వారందరిని ఖండించి, బుద్ధిచెప్పి సరిచేయాలని అప్పుడే సేవ మరింత విస్తరిస్తుందని ఆశించుట తప్పెలా అవుతుందని ఆంధ్రా అంతటా ఎందరో చర్చించు కుంటున్నారు. ఈ విషయాలు మీవరకు వచ్చే ఉండొచ్చు. తెలియని వారనేకులు ఉండొచ్చని వ్రాసిందే ఈ శీర్షిక!

✶ **నీ(దేవుని) నోటిమాటను బట్టి నన్ను నేను కాపాడు కొని యున్నాను**

✶ ఈ జీవితకాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైనయెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము ✶ నేను దేవునియందు నమ్మికయుంచియున్నాను. నేను భయపడను నరులు నన్నేమి చేయగలరు?

మరనాత విశ్వాస సమాజము నిర్వహించు...

ఆధ్యాత్మిక మహోత్సవములు

జనవరి 17-20, 2008

ప్రతి సాయంత్రం 6 గం॥లకు బహిరంగ సభ

ఆర్.కె.బీచ్, విశాఖపట్నం

దైవదాసులు

శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు

'మరనాత దర్శనం' టి.వి.ప్రసంగీకులు


## సద్విమర్శలు చేయండి

✶ తన (దేవుని) నీతిని బట్టి సంతోషము గలవాడై ఉపదేశ క్రమమొకటి ఘనపరచి గొప్పజేసెను

ప్రియులైన 'క్రైస్తవనాడు' పాఠకులకు,

'క్రైస్తవనాడు'లోనున్న కొన్ని శీర్షికలను గూర్చి 'కొందరు' తట్టుకోలేక కువిమర్శలు చేస్తున్నారని తెలుస్తోంది. మాకు తెలిసిందే నిజమైతే అటువంట వారికి 'క్రైస్తవనాడు' విన్నపమొకటే! సద్విమర్శలు చేయండి. వ్రాసి పంపి తగు వివరణతో కూడిన జవాబులు 'క్రైస్తవనాడు' 'డియర్ ఎడిటర్' శీర్షికలో పొందండి.

ప్రియ పాఠకుల అభిప్రాయంలో... ఎడిటర్ ఎన్నడూ బైబిలు లేఖనాలకు వ్యతిరేకంగా వ్రాయరని. పాఠకులు మాయందు కనబరుస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. నేడు సేవాముసుగులో అనేకులు అర్థపర్థం లేని ఆచార వ్యవహారాదులలో మునిగి తేలుతూ ధనసంపాదనలో తలమునకలవుతున్నారని నేనంటే మీరు కాదనగలరా? అనే నా ప్రశ్నకు కువిమర్శలు చేయువారేం సమాధానం చెప్పగలరు? ఆలోచంచండి!

ప్రియపాఠకులూ... మీ ఎడిటర్ ఏమి వ్రాసినా అవన్నియు లేఖనానుకూలమే. క్రీస్తుని ఘనపర్చునవే. తద్వారా దేవునిని మహిమపరచునవే సుమా! బైబిలునందు ఏదో ఒక వచనం పట్టుకొని అదే దేవుని ఆలోచనని బోధించువారెందరో కలరు. ఇదెంత మాత్రమును సరికాదు. ఏదైనా ఒక విషయాన్ని గూర్చి తనపిల్లలైన మనకు తన ఉద్దేశాన్ని తెలియజేయుటకు దేవుడు కనీసం రెండు వచనాలనైనా వాడారు. ఇది గుర్తించుట బహు ప్రాముఖ్యం. కొన్ని విషయాలను తెలుపుటకు అనేక వచనాలను వాడారు. అవన్నియు ఏరి కూర్చి ఒక వరుస క్రమంలో పెట్టి చదివి గ్రహించినపుడే దేవోద్దేశం మానవులకు అర్థమవుతుంది. దేవుని ప్రేమించువారికి 'క్రైస్తవనాడు' ఎంతో సహాయకారియని పాఠకులిస్తున్న కితాబును నేను ఎల్లప్పుడును గుర్తుంచుకుంటాను. ఆంధ్రా అంతటిలో అనేక ప్రాంత కాపర్లు, బైబిలునందు ఆసక్తి గల విశ్వాసులు ఎందరో 'క్రైస్తవనాడు' పత్రిక ద్వారా ఎంతో వాక్యాన్ని నేర్చుకుంటున్నామని తెలుపుతున్నారు. వారిలో స్కూల్ హెడ్‌మాస్టర్లు, మాస్టర్లు, డాక్టర్లు ఇంకెందరో విద్యావేత్తలున్నారు. అందును బట్టి నా బ్రతుకుకు ఇట్టి ధన్యతనిచ్చిన మన ప్రభువైన యేసుక్రీస్తుని నిరంతరం స్తుతించుటే నా జీవనం. మన తండ్రియైన దేవునిని, ఆయన కుమారుడైన యేక్రీస్తునెరుగుటకే మూ కుటుంబం యావత్తూ ప్రయాసపడుతోంది. మేమలా జీవించుటకును, మరెందరికో మేమెరిగిన దేవుని జ్ఞానాన్ని తెలియజేయుటకును మీ ప్రార్థనావసరతలు కావాలి. మీరంతా 'క్రైస్తవనాడు' ద్వారా జరుగు సువార్తా, పరిచర్యల కొరకు ప్రార్థనలతో సహకరించాలని మనవి చేస్తున్నాం. ప్రార్థిస్తారు కదూ!

✶ **ఆయన (దేవుడు) బంధింపబడిన వారిని విడిపించి వారిని వర్ధిల్లజేయువాడు**

-ఎడిటర్

## కె.ఎ.పాల్ అరెస్టు



పీస్ మిషన్‌కు రావాల్సిన నిధుల విడుదలకై నిరసన దీక్ష చేశారు కె.ఎ.పాల్. దీనికి పర్మిషన్ లేనందున పోలీసులు కె.ఎ.పాల్‌ను అరెస్టుచేశారు. సుమారు 500 మంది అనాథలు, పిల్లలు దీక్షలో పాల్గొన్నారు. వారితో పాటు కొందరు పాస్టర్లు, పలు జిల్లాల నుండి హాజరైన క్రైస్తవనాయకులు మరియు కొందరు కులసంఘాల నాయకులు పాల్గొన్నట్లు సమాచారం. తన సంస్థకు రావాల్సిన నిధులు రాకుండా సోనియా, సి.ఎం. మరియు ప్రణబ్ అడ్డుపడ్డారని కె.ఎ.పాల్ వాదన పాతదే! ఫ్లాష్ ఫ్లాష్...... విడుదలైనట్లు తెలిసింది.

### సమాచారం టూకీగా...

- చిరంజీవి తండ్రి వెంకట్రావు మృతి - సంతాపం వెలిబుచ్చిన ప్రముఖులు
- పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ (పిపిపి) అధ్యక్షురాలు బేనజీర్ భుట్టో హత్య - సంతాపం ప్రకటించిన నాయకులు.
- కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినం నాడే తనువు చాలించిన పిజెఆర్ - కార్యక్రమాల్లో పాల్గొంటూ కేవలం అరగంటలోనే అనంతలోకానికి పయనం - కార్యకర్తల చేతుల్లోనే తుదిశ్వాస విడిచిన పిజనార్ధనరెడ్డి.

జంటనగర వాసులు ఘనంగా తుదివీడ్కోలు చెబుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ప్రతిపక్ష, స్వపక్ష నేతలెందరో ఆయనతో తమకున్న అనుభవాలను పంచుకున్నారు.

పి.జె.ఆర్. స్మృత్యర్థం స్మారక చిహ్నం!

ఆయన కుటుంబానికి అన్నివిధాలా సహకారముంటుంది!

- సి.ఎం.భరోసా



డా॥ఎం.ఎ.పాల్ ఆర్టికల్ ఇంగ్లీషులో క్రైస్తవనాడు మొదటి వార్షికోత్సవ సంచికలో వచ్చింది. దాని తెలుగు తర్జుమాను వారు మేమడిగిన వెంటనే ఇచ్చి సహకరించారు. **"నాగరికతా? సౌవార్తీకరణా? ఏది దేశానికిప్పుడు అవసరం?"** అను అంశం తెలుగులో మీ కోసం జనవరిలో...

RNI APTEL/2006/17980

**✶ నీవు కూర్చుండుటయు, బయలు వెళ్ళుటయు లోపలికి వచ్చుటయు నామీద వేయురంకెలును నాకు తెలిసేయున్నవి**



**✶తన సేవకకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు**

బైబిల్ ప్రామాణికంగా వివరణ

# యుపిఎఫ్‌డబ్ల్యూఎ కు ఉప్పులాంటి బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ పాల్గొనని కారణాన నీరసించి చప్పగా సాగిన క్రిస్మస్ ఆరాధన




ప్రసంగిస్తున్న ఎ.జె.మాథ్యూస్
(బేనర్‌లో ప్రసంగీకులు జాన్ పీటర్ అని ఉంది)

*క్రైస్తవనాడు ప్రతినిధి,విశాఖ :* బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఫౌండర్ & ప్రెసిడెంట్‌గా నున్న యుపిఎఫ్ డబ్ల్యూఎ ఆధ్వర్యంలో గాజువాకలో ఘనంగా జరుపుతారని బహుళ ప్రచారం జరిగిన క్రిస్మస్ ఆరాధన చప్పగా జరిగిందని తెలుస్తోంది. అందునుబట్టి కూడిన పాస్టర్ల కుటుంబాలు వేదన చెందాయని ప్రస్ఫుటంగా ఆనాడు కనబడింది! క్రిస్మస్ ఆరాధన కొరకు సుమారు రెండు నెలల ముందే అతి గొప్ప ప్రణాళికలు వేశారని తెలుస్తోంది. విశాఖలో క్రైస్తవలోకాన్ని విస్మయ పరిచేటంత గొప్పగా జరుగు తుందని తలంచామని కొందరు కాపర్లు అక్కడ అనుకొనుట విన బడింది. అందుకు భిన్నంగా క్రిస్మస్ ఆరాధన జరిగిందని చెప్తున్నారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌పై అప్పటికే కొన్ని స్థానిక దినపత్రికల్లోనూ, కొన్ని టీవి ఛానెళ్లలోనూ వచ్చిన వార్తలు క్రిస్మస్ ఆరాధనపై బహు ప్రభావం చూపినట్లు చెప్తున్నారు. బిషప్ డా॥జాన్‌పీటర్ ముంబయికి చెందిన కొందరిని మోసం చేసి కోట్లు సంపాదించారని, డబ్బుకు ప్రతిగా టి.ఎ.సి.బి.సిఎన్.సి. ఆస్తుల కు సంబంధించిన భూములు అమ్మకానికి పెట్టారని చెప్తున్నారు. ముంబయి వారు కేసు పెట్టారని, జాన్‌పీటర్ మరియు ఆయనతోనున్న కొందరిపై పోలీసు నిఘా ఉందని, పోలీసువారు జాన్‌పీటర్ తదితరుల ను అరెస్టు చేయ ప్రయత్నిస్తున్నారనే మాటలు సభా ప్రాంతమంతా వినిపించాయి. దానికి తోడు ఆనాడు ముఖ్య ప్రసంగీకులుగా ఆరాదనలో పాల్గొనవలసిన డా॥కె.జాన్‌పీటర్ రాలేదు. అందునుబట్టి కూడిన కాపర్ల లోనూ, విశ్వాసుల్లోనూ గలిబిలి మొదలైంది. పాడేరు పరిసర ప్రాంతా ల నుండి వచ్చిన కాపర్ల కుటుంబాలు ఆనాడు చాలా వేదన చెందారని వారి మాటలను బట్టి తెలుస్తోంది. వచ్చిన వారెవరూ సంతోషంగా ఆరాధన నుండి వెళ్ళలేదని చూస్నే గ్రహించొచ్చని కొందరు పాస్టర్లు వేదన చెందా రు. ఆరోజు అక్కడున్న వారందరూ ఆరాధన విషయంలో కంటే బిషప్ డా॥కె.జాన్‌పీటర్ తదితరులపై వచ్చిన వార్తలపైనే చర్చించుట అధికంగా కనబడిందని పరిసర ప్రాంతవాసులైన కాపర్లు చెప్తున్నారు. ఆయన బోధలు చూస్తే అలా ఉంటాయి, క్రైస్తవుడంటే ఏమను కుంటున్నారు అంటూ ఘనంగా బోధించే బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఇలాంటి తప్పుడు పనులు చేశారంటే నమ్మలేకున్నాం అని ఆశ్చర్య పోయినవారెందరో! ఇంకొందరైతే మరికొంతముందుకెళ్లి ఆయన ఒకప్పుడు ఆర్.ఐ.గా పనిచేశా రని,సామాన్యమైన ఉద్యోగేనని మాకు తెలుసని చెప్పుకుంటు చర్చించు కుంటున్నారు. అటువంటి సామాన్య వ్యక్తి అనేక మందిరాలు నిర్మిస్తూ ఎన్నో కార్యాలు చేసినట్లు కొందరు ప్రకటిం చుట వల్ల మాకు ఆశ్చర్యం కలిగేదని, ఇదెలా సాధ్యమా అనుకునేవారమని చెప్పారు. దాని రహస్యం ఇప్పుడు తెలిసిందని ఈ వార్తల్లో ఎంతో కొంత నిజము వుండక పోదని చెప్పుకున్నారు. కొందరైతే ఇటువంటి గొడవలు పైకి రాకుండా సెటిల్ చేసుకోవాని ఉచిత సలహాలిచ్చారని వినికిడి. క్రైస్తవులకు ఇటువంటివి తగవని మరికొందరు భావించారని తెలుస్తోంది. ఇంకొందరు మొన్నటికి మొన్న కె.ఎ.పాల్ వల్ల క్రైస్తవలోకంలో అలజడి వచ్చిందని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు బిషప్ డా॥కె.జాన్‌పీటర్ వల్ల క్రైస్తవ నాయక త్వానికి చెందిన వారందరిపై ప్రజల దృష్టి పడుతుందని, ఇదెంత మాత్రం హర్షించదగిన పరిణామము కాదని వేదన చెందారని వినికిడి. ఆధ్యాత్మి కతను బోధించువారు తమ బ్రతుకు లను ఎంతో భద్రంగా దేవునిలో గడపా లన్నారు. దేవునినే తమ జీవితాలలో మహిమ పరచాలన్నారు. అందుకోసం తమ శరీరాలను నలగ్గొట్టుకోవాలని చెప్తూ పౌలు వ్రాసిన లేఖనాన్ని ఎత్తి చూపి మాట్లాడారు. మొత్తానికి ఏదైతే నేం ఆనాడు క్రిస్మస్ ఆరాధన ముఖ్య ప్రసంగీకులైన బిషప్ డా॥కె.జాన్ పీటర్ లేకుండానే పేలవంగా జరిగిందని ఆయన వీరాభిమానులే భావించారు. నిజమే కదా! సైన్యాధిపతి లేని సైన్యం ఏపాటి యుద్ధం జరిగించ గలదు? జరిగించ లేక చతికిలపడి పోతుంది. ఇటువంటి సమస్యల్లో ఆరాధన జరపకుండా వాయిదావేసినా బాగుండును అని అత్యధికశాతం వారు భావించారు. కొందరైతే ఈ కార్య క్రమాన్ని గూర్చి మాట్లాడుతూ డిశెంబర్-14 అని 'అయ్యగారు' నోటంట సుమారు రెండు నెలల క్రిందటే వచ్చింది... దానికి ఇక తిరుగులేదు. ఆయన నోటంట ఏది వస్తే అది పరిశుద్ధాత్మ నడిపింపే... తిరుగు లేదు అని పొగుడ్తూ తమ పబ్బం గడుపు కున్నారని వారు ఇప్పు డేం సమాధానం చెప్తారని ప్రశిస్తు న్నారు. తమ పబ్బం గడుపు కోవడానికి ఎదుటివారిని అంతగా పొగడ వవసరం లేదని ఇప్పటికైనా తెలును కొనుట క్రైస్తవజీవితాలకు మేలని తెలియజేస్తూ లేఖనాలను చూపు తున్నారు. ఒకవేళ ఎదుటివారు మనల్ని పొగిడినప్పుడు, ఆ పొగడ్తకు మనం పొంగిపోక దేవునికే మహిమ ను ఆపాదించాలని హితవు చెప్ప న్నారు. దేవుని కంటే ఎవరూ ఎక్కువ కాదని ఘనతా మహిమా ప్రభావములు దేవునికే చెందాలని చెప్తున్నారు. వినయమన స్కులై తమ బ్రతుకులను ప్రభువు నందు గడపాలని చెప్తున్నారు. ఆలాగున గడుపువారు దినదినం తమ జీవితాలను, తద్వారా తమ కుటుంబాలను ఆశీర్వాదకరంగా చక్క దిదుకుం టారని, వయస్సు లో పెద్దలై న క్రైస్తవులు ఆనాడు తమకున్న అను భవసారాన్ని బట్టి విశదీ కరించారు.

**క్రైస్తవనాడు విన్నపం**

ప్రియులారా! ఎంద రో క్రైస్తవ పండితులు, వయసులో పెద్దలు మన బోటివారికి వారి అను భవాలను తెలియజేయుచుండగా వాటిని గూర్చి ఒకింత ఆలోచించి అవగాన చేసుకొనుట మేలు కాదంటారా? ఆలోచించండి! రాబోవు రోజుల్లో పరిచర్య ఎంతో కష్టతరం, క్లిష్టతరం కాబోతుందని అనుభవజ్ఞులు బేరీజు వేసి హెచ్చరి స్తూనే వున్నారు. దేశానికి క్షేమకరంగా, దేశసార్వభౌమత్వానికి, రాజ్యాం గానికి, చట్టానికి విబేధించిన విధంగా క్రైస్తవ జీవితాలు ఉండ రాదని లేఖనాలు స్పష్టంగా తెలియ జేస్తున్నా యనుట అతిశయోక్తి కాదు సుమా! అందునుబట్టి మన జీవితాలు దేశసార్వభౌమత్వానికి అనుకూలం గానే ఉండాలి. మనల్ని బట్టి మన కుటుంబాలు అశాంతికి లోనవ కూడదని ఎరిగి సేవచేయాలి. మనల్ని మన కుటుంబస్తులను చూసి మన పొరుగు వారు మంచి సాక్ష్య మివ్వగలగాలి. అప్పుడే క్రైస్తవ జీవితం పరిపూర్ణమైనట్లు. లేకపోతే మనమెంత గొప్ప సేవకులమని చెప్పుకున్నా ప్రయోజన మేముంటుం ది? ఆలోచించాలి. ఒక మంచి పౌరునిగా (సిటిజన్‌గా) బ్రతకలేని వారు ఒక మంచి దైవజనునిగా ఎలా జీవించగలరనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

బిషప్ డా॥కె.జాన్‌పీటర్ తదితరులపై స్థానిక న్యూస్‌పేపర్లలోనూ, కొన్ని టి.వి. ఛానెళ్లలోనూ వచ్చిన వార్తలు, వాటి వివరణలు క్రైస్తవనాడు సమీకరిస్తుంది. కొంచెం సమయం పడుతుంది. కాబట్టి ఓపికపట్టండి. క్రైస్తవనాడు ప్రభువును మహిమ పరుస్తుంది. పక్షపాతం లేని పక్ష పత్రికని మీరిచ్చిన కాంప్లిమెంట్‌ను కడవరకు నిలబెట్టు కొంటుంది. ఈ విషయమై బిషప్ డా॥కె.జాన్ పీటర్‌ను అనేకసార్లు కలసి వివరాలు తెలుసుకొనుటకు ప్రయత్నించాం. ఆయనకున్న బిజీ షెడ్యూల్లు వల్ల (?) వివరణ తెలుసు కొనుటకు సమయం కుదరలేదు. క్రైస్తవనాడు నిష్పక్ష పాతంగా ప్రతి అంశం వివరిస్తుంది. క్రైస్తవనాడుకు ఆ బాధ్యత ఉంద ని మీరు మమ్మల్ని అనేకసార్లు అనేక విధాలా సంప్రదించుట వల్ల పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం. క్రైస్తవనాడు బిషప్ డా॥కె.జాన్ పీటర్‌ను గూర్చి సుమారు ఒకపేజీ, మునుపటి సంచికవరకు వ్రాసింది. కాబట్టి ఈ విషయమై సమగ్ర సంపూర్ణ వివరణ ఇస్తే బాగుంటుందనే మీ అభి ప్రాయాన్ని మేము గౌరవిస్తున్నాం. అది మా బాధ్యత కూడా. క్రైస్తవ నాయకుల నిపించు కున్న వారు ఎవరైనా దేశాభ్యు దయానికి పాటు పడాలి.క్రీస్తును బలంగా ప్రకటించు సాధనాలుగా జీవించాలి. మనం క్రీస్తు వారమని ప్రతిక్షణం గుర్తెరిగి భయ భక్తులతో జీవించాలి. ఆధ్యాత్మి కంగా లోకంలో గుర్తించ బడిన తరువాత మన జీవితాల్లో మన ఇష్టప్రకారం జీవించు హక్కును కోల్పో యినట్లే సుమా! మన జీవితాలను ప్రభువైన యేసుక్రీస్తే నడిపించాలి. ఆయన కొరకై బ్రత కాలి. ఎందుకంటే క్రీస్తులోనికి బాప్తిస్మం పొందిన వారమైన మనం లోకంలో మృతి పొందినట్లు గుర్తిం చి క్రీస్తులో జీవించాలి.

**✶ కావున దేహమందున్నను, దేహమును విడిచినను, ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల ఆపేక్షించు చున్నాము.**

సంచలనాత్మక వివరణలకై ఎదురు చూడండి. సత్యాసత్యాలను లేఖనాల ప్రకారం తెలుసుకోండి.

**ఆనాడు క్రిస్మస్ వేడుకలో జాన్ పీటర్ బదులు ప్రసంగించిన ఎ.జె.మ్యాథ్యూస్ వాక్యంలో తన కున్న జ్ఞానంతో జాన్‌పీటర్ లేని లోటును పూడ్చగలిగారే గాని "వ్యవహారంలో" పూడ్చలేక మిగిలిన వారు చతికిలబడ్డారని యు.పిఎఫ్.డబ్ల్యూఎ ను గూర్చి ఎరిగిన వారెందరో అనుకొనుట "కొసమెరుపు".**

## గాజువాక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కెక్ కట్ చేస్తున్న ప్రేమ్‌చంద్ దంపతులు ఇన్ సెట్‌లో ఎస్.రాజు

**క్రైస్తవనాడు ప్రతినిధి గాజువాక:** పాస్టర్ ఎస్. రాజు ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలనుండి క్రమపద్ధతిన కొనసాగుతున్న పాస్టర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపింది.ప్రేమ్‌చంద్ దంపతులు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రసంగించారు. పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఆద్యంతం ఆశీర్వాదకరంగా వెల్ఫేర్ అధ్యక్షులు పాస్టర్ ఎస్.రాజు జరిగించారు. దూర ప్రాంతాల నుండి ఫెలోషిప్‌కు క్రమంగా వచ్చువారికి ఆనాటి వేడుకలో శాలువాలతో సత్కరించుట ఎన్నో పాస్టర్స్ పెలోషిప్‌లు ఆచరించదగినది! ఫెలోషిప్ వారందరికి కానుకగా మెమొంటోలు, బట్టలు ఇచ్చి సత్కరించారు.నేటి దినాల్లో ఇవ్విధంగా జరుపుట ఎన్నదగినదే. ఈ విషయంలో ఎస్.రాజు మరియు వారి కుమారులైన రవి కుమార్‌ని అభినందించవలసిందే. పెలోషిప్ స్థాపించిన నాటినుండి నేటి వరకు ఫెలోషిప్‌ను అభివృద్ధి పథం వైపు నడిపించుటలో పాస్టర్ ఎస్. రాజు కృషి మరువరానిదని కూడిన కాపర్లనేకులు సాక్ష్యమిచ్చారు. పెలోషిప్ పురోభివృద్ధిలోనే ప్రతి సంవత్సరం ఉందని ఏనాడు తక్కువ స్థాయికి దిగజారలేదని అది దేవుడిచ్చిన ఉచిత కృపని పెలోషిప్‌ను మొదటినుండి గమనిస్తున్న వారు ఇచ్చిన సాక్ష్యం మిగితా ఫెలోషిప్ వారు ఆలోచించుట మంచిదని సేవాభారం కలిగిన పెద్దలు పలికారు. ఇది నిజమే నన్పిస్తుంది కొన్ని ఫెలోషిప్‌లను చూస్తుంటే. ఎందుకనగా కొన్ని ఫెలోషిప్‌లు ఒక సంవత్సరం ఊహించని కార్యాలు చేస్తుంది మరుసటి సంవత్సరం చతికిల బడుట చూస్తున్నాం. గాజువాక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాస్టర్లు రాబోవు రోజుల్లో తమ క్రియల ద్వారా ఎన్నో ఫెలోషిప్‌ల వారిని మెల్కోలపాలని ఆశించుట అతిశయోక్తికాదేమో! ఆనాటి క్రిస్మస్ ఆరాధనకు స్టేట్ ఫైనాన్సియల్ కార్పోరేషన్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ మరియు క్రైస్తవనాడు ఎడిటర్ ఆహ్వానించబడి వేదికనలంకరించారు. అనేకులు ఎడిటర్‌ను కలసి పత్రికను నడుపుటలో చూపుతున్న జ్ఞానం, నిర్భయత్వాన్ని కొనియాడారు. పాస్టర్ ఎస్.రాజు, వారి కమారులైన రవి ఎడిటర్ దంపతులకు శుభాశీస్సులు చెప్పి తమ అభిమానం చాటుకున్నారు. చివరిగా పాస్టర్ ఎస్.రాజు వందన సమర్పణ చేస్తూ విశాఖలో త్వరలో జరుగబోవు ఎం. అనిల్ కుమార్ సభలకు కాపర్లందరు తమ విశ్వాసులందరితో హాజరై సభలు ఘనంగా జరుగుటకు సహకరించాలని విన్నవించారు. అలాగుననే విశాఖలో ఆ తర్వాత జరుగబోవు సభలను కూడా విజయవంతం చేయాలని చెప్పారు.

**✶ పాపమునకు పాపము కూర్చుకొనునట్లుగా వారు నన్ను (దేవునిని) అడుగక ఆలోచన చేయుదురు. నా (దేవుని) ఆత్మ నియమింపని సంధి చేసుకొందురు**

దేవుడు కనబడ్డాడని ఒక మోసగాడు, దేవుడు ఇప్పుడే మాట్లాడాడని ఇంకొక పిచ్చివాడు, మీ గురించే దర్శనం వచ్చిందని దేవుడు చెబితేనే మీ ఇంటికి వచ్చానని అమాయక క్రైస్తవ ధనవంతులను విశ్వాసులను మోసపు మాటలతో కలవరపరుస్తూ పబ్బం గడుపుకునే వాడొకడు. సంఘంలో దేవుని వాక్యం ఎక్కువసేపు చెబితే సంఘం పాడవుతుందని వాక్యం చెప్పువారికి సమయాన్ని గుర్తుచేయు దుష్టాత్మ ప్రేరేపణ గల వాడొకడు, దేవుని పని (సువార్త) చేయవలసినప్పుడు చేయక, విలువైన దేవుని కాలాన్ని సమాయన్ని వ్యర్థపరుస్తూ మోకాళ్ళ మీదే ప్రార్థించుటకు అధిక సమయం వినియోగిస్తానని ఘనంగా ప్రకటించు వాడొకడు (వీరు సువార్త చేయమన్న ప్రభువాజ్ఞను మరచి సమయం దుర్వినియోగపరచు కోవకు చెందినవారు!)

ఇంకొకడు ఆత్మపూనిందని ఊగుతాడు, మరొకడు కావాలనే అందరియెదుట వెనుకకు పడిపోతాడు (వెనుక పట్టుకొనువారుంటారులెండి) ఎందుకలా అని అంటే దురాత్మ వదిలిందని ప్రక్కనే ఉండి చెప్పువారొకరు . ప్రియులారా! ఇలా చెప్పుకుంటూ సాగితే ఈ వింత వింత చేష్టలకు అంతే ఉండదు. వీరి ఉద్దేశ్యంలో విశ్వాసిని ఎలాగైనా ఒప్పించి, మెప్పించి బ్రతుకుటకేనని, తద్వారా ఆస్తులు కూర్చుకొనుటయే పరమావధియని తెలియనిదెవ్వరికి? బహిరంగ రహస్యమే. ఇటువంటివెన్నో క్రియలు గలవారిని గూర్చి లేఖనాలలో అనుభవం గల పండితులు సవివరంగా వివరిస్తున్న - లేఖనాలలో ఉన్న నిగూఢ సత్యాలు వరుసగా పాఠకుల ఆధ్యాత్మిక మేలుల కోసం రాబోవు క్రైస్తవనాడులలో.....

**✧ పరిశుద్ధాత్మ నడిపింపు లేని వారికి బైబిలు ఎలా అర్థమౌతుంది? బైబిల్లో గల దేవుడు అర్థమైన వారెవరైన తమ కోసం ఆస్తులు కూర్చుకుంటూ బ్రతుకరు. దేవుని కోసం తమకున్నది ఇచ్చుటకు వెనుకాడరు. ఇందుకు నిదర్శనం నాటి క్రీస్తు శిష్యులే! కాదనగలరా?**

**✧ ఎవరి ఇష్టప్రకారం వారు చేయుసేవ- తగ్గిపోతూ ఆరిపోతుంది ✧దేవుని ఇష్టప్రకారం చేయు సేవ - దినదినం మనల్ని లోకానికి గొప్పగా ఎత్తి చూపుతుంది. ఇది క్రైస్తవనాడు మొదటి నుంచి అందరికీ చెబుతూ ఆచరిస్తున్న పంథా. మా కొరకు ప్రార్థించండి**

**✶ నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు**

Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20